TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

మంగళవారం ఫిబ్రవరి 24, 2026 | సంపుటి :01 | సంచిక :37 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## ఎల్ అండ్ టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం

- మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు
- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం
- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు
- అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు
- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు




హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే పక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో..

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతారామన్**



దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి.

2లో

## ఏపిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- గంటముందే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది.

2లో

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం



- పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం
- హైదరాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షం

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భాగ్యనగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు భానుడు తన ప్రతాపం చూపినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మబ్బుపట్టి చల్లని గాలులు వీచడంతో నగరంలో ఆహ్లాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి.

2లో

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త




హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 60 ఏళ్లలోపు ఉద్యోగి చనిపోతే రెగ్యులర్ బెనిఫిట్లతో పాటు అదనంగా రూ.10 లక్షలు వచ్చేలా చర్యలు చేపట్టినట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం పలు అంశాలపై చర్చించింది. మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వెల్లడించారు.

2లో

## రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

- రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి
- దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం
- డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి



2లో

## తిరుమల క్యూలైన్‌లో పాముకాటు ప్రచారం.. అసలు వాస్తవం ఇదీ!



2లో

## ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల

**డిఎస్సీ కూడా అందులోనే ఉంటుంది**

**ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి లోకేశ్ సమాధానం**



అమరావతి, రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్‌ను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఈ జాబ్ క్యాలెండర్‌లోనే డీఎస్సీ పోస్టులను కూడా చేర్చనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా 8వ రోజు ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థ, నిరుద్యోగుల సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇది ఉపాధ్యాయ వృత్తిని ఆశించే వేలాది మంది అభ్యర్థులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల పనితీరుపై ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే మురళీ మోహన్ పలు అంశాలను ప్రస్తావించారు.

2లో

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై ఏపీసీసీ చీఫ్ ధ్వజం

- నిందితులపై కఠిన చర్యలకు డిమాండ్
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి
- కల్తీ సరఫరాపై ఉన్నత స్థాయి దర్యాప్తు

తక్షణం మెడికల్ క్యాంపుల ఏర్పాటు



2లో

రాజమండ్రిలో కల్తీ పాల ఘటన తీవ్ర భయాందోళనకు గురిచేసిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి తెలిపారు. విషపు పాలు తాగి రెండు రోజుల్లో నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.

## కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోవాలి



- శాసనసభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గళం
- 15 ఏళ్లుగా పెండింగ్‌లో బకాయిలు
- ఆర్థిక ఇబ్బందులతో కార్మికుల మృతి
- వెయ్యి మంది వృద్ధ కార్మికుల నిరీక్షణ
- కోట్లాది రూపాయల నిధుల విడుదలపై

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ మూతపడి 15 ఏళ్లు కావడంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఆ కార్మికుల బకాయిలు చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శాసనసభలో తెలిపారు. ఫ్యాక్టరీలో గతంలో 3 వేల మంది కార్మికులు పనిచేసేవారని, న్యాయం కోసం పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సుమారు 2 వేల మంది మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.

2లో

## ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు: ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



కామారెడ్డి: కామారెడ్డిలో కాంగ్రెస్-భాజపా నేతల మధ్య వివాదం ముదిరింది. పట్టణంలోని డిగ్రీ కళాశాల భూముల వ్యవహారంపై ఇరు పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తానని భాజపా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రకటించారు. తాము కూడా కలెక్టరేట్‌కు వెళ్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఇంటిముందు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తాను తప్పుచేసినట్లు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని చెప్పారు. “డిగ్రీ కాలేజీ భూముల్లో ఒక్క గజం ఆక్రమించినట్లు తేలినా రాజీనామా చేస్తా. కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీకి సవాల్ చేశాను. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. ఎవరు రెచ్చగొడుతున్నారో పోలీసులకు తెలియదా?సమాచార హక్కు చట్టం కింద కాలేజీ భూముల వివరాలు అడిగాను. పూర్తి వివరాలు వచ్చాక.. అందరి సంగతి చూస్తాం”అని ఎమ్మెల్యే అన్నారు.

# సంపాదకీయం

## రాహుల్‌కు ఎందుకీ కంటగింపు?

సమర్థ నాయకత్వం, సరైన మార్గదర్శనంతో భారత్ గత పన్నెండేళ్లుగా.. వికసిత భారతదేశ నిర్మాణం కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ప్రజల భాగస్వామ్యంతో వాటిని సాధించే దిశగా అడుగులేస్తోంది. 'ఆత్మనిర్భర' నినాదంతో దేశీయంగా మన కాళ్లమీద మనం నిలబడే విధంగా చర్యలు తీసుకుంటూ.. విదేశాలతో బలమైన సంబంధాలను ఏర్పర్చుకుంటూ.. దేశ 'బంగారు భవిష్యత్తుకు భరోసా'ను సుస్థిరం చేసుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో.. పుష్కరకాలంగా ప్రపంచంలోని ముఖ్య దేశాలు, కీలక కూటములతో భారతదేశం వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, 27 దేశాల సమాహారమైన యూరోపియన్ యూనియన్, బ్రిటన్, ఒమన్, మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాలతో కుదుర్చుకున్న మొత్తం 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో (ఫ్టీూ) భారత్.. ఉత్పత్తి, సేవల, వ్యవసాయ రంగాలకు మన దేశంలో పెద్దఎత్తున కొత్త మార్కెట్లకు ద్వారాలు తెరుచుకున్నాయి. గ్లోబల్ సప్లయ్ చైన్స్ పునర్వ్యవస్థీకృతమవుతున్న ఈ సమయంలో ఫ్టీూల ద్వారా భారత్.. అంతర్జాతీయంగా అనేక దేశాలకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా నిలుస్తోంది.

ఇలాంటి వ్యూహాత్మకమైన సమయంలో.. ప్రధాని మోదీ నాయకత్వంలో కుదిరిన భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం ఒక వాణిజ్య ఒప్పందంగా మాత్రమే కాకుండా.. 21వ శతాబ్దపు భారత్ అభివృద్ధి ప్రయాణంలో ఓ కీలక మైలురాయిగా నిలిచిపోనుంది. భారత్, అమెరికా ఒప్పందంపై సరైన అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ, దేశ ప్రయోజనాలను కాపాడే విషయంలో రాజీపడకుండా.. 140 కోట్ల భారతీయుల విశ్వాసాన్ని సంపాదించుకున్న ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను సహించలేక, చేస్తోన్న మంచి పనులను.. అబద్ధాలతో, అసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకుంది.

భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని మూడు ప్రధాన కోణాల్లో అర్థం చేసుకోవాలి. మొదటిది.. సాంకేతికతను ఇచ్చిపుచ్చుకోవడం, రెండోది.. పెట్టుబడుల విస్తరణ, మూడోది.. గ్లోబల్ వ్యాల్యూ చెయిన్‌లో భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం, ఇవి ప్రధాన లక్ష్యాలుగా కార్యాచరణ ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్‌గా, సేవల కేంద్రంగా భారత్ ఎదిగింది. ఇప్పుడు.. ఉత్తమ సాంకేతికత తయారీ, డిజైన్‌లకు కేంద్రంగా మారేందుకు ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ, డిఫెన్స్, స్పేస్, సైబర్ సెక్యూరిటీ లాంటి అనేక రంగాల్లో మనం మరింత పురోగతి సాధించేందుకు వీలుపడనుంది. ఈ సాంకేతికత ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా.. అత్యాధునిక పరిజ్ఞానం

## ఎల్ అండ్ టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం

మొదటి పేజీ తరువాయి

మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్‌అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన పక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల

మొదటి పేజీ తరువాయి

ఏపీలో కేజీబీవీ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ కూడా అందిస్తున్నారని, ఇక్కడ పనిచేస్తున్న వారికి ఎంటిఎస్ అమలు చేయాలని, రెగ్యులర్ ప్రిన్సిపాళ్లను నియమించాలని కోరారు. దీనికి మంత్రి నారా లోకేశ్ సమాధానమిస్తూ.. ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో కేజీబీవీలకు ఎక్కువ డిమాండ్ ఉందని, అడ్మిషన్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొందని తెలిపారు. జీతాల పెంపుదలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని, కేంద్రం సహకారం అందిస్తే మరిన్ని చర్యలు

చేపడతామని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యలో ఇంజనీరింగ్‌తో పాటు పాలిటెక్నిక్, ఐటీఐల ప్రాధాన్యాన్ని మంత్రి వివరించారు. ఉత్తరాంధ్రలో ఏర్పడుతున్న పారిశ్రామిక ఎకో సిస్టమ్‌కు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విజయనగరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మరమ్మతులను 'క్లస్టర్ బేస్డ్ అప్రోచ్' ద్వారా వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

మొదటి పేజీ తరువాయి

చాలా రోజుల తర్వాత కురిసిన చిరు జల్లులు భాగ్యనగరాన్ని మురిపించాయి.ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న తరుణంలో హైదరాబాద్ నగర ప్రజలను వరుణుడు పలకరించాడు. నగరంలో ఆకాశం మేఘావృతం కాగా.. ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, కాచిగూడ సహా పలుచోట్ల చిరు జల్లులు కురుస్తున్నాయి. మరోవైపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం వల్లే వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా అబిడ్స్, బషీర్ బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అలాగే మీర్ పేట్, బడంగ్ పేట్ ప్రాంతాల్లోనూ వాన పడింది. ఎల్బీ నగర్, మలక్ పేట్, సరూర్ నగర్, చార్మినార్, బీఎన్ రెడ్డి, ఉప్పల్, నాగోల్, అంబర్ పేట్, వనస్థలిపురం, హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో ఈదురు గాలులు బలంగా వీచాయి. వికారాబాద్ ప్రాంతంలో వీస్తున్న భారీ ఈదురు గాలులు ప్రస్తుతం హైదరాబాద్ దిశగా వేగంగా కదులుతున్నాయి. ఈ ప్రభావంతో సాయంత్రం 6 గంటల తర్వాత గచ్చిబౌలి, రాజేంద్ర నగర్, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో బలమైన గాలులతో కూడిన చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. నగరంలో వాతావరణం చల్లబడితే, జిల్లాల్లో మాత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన (రాళ్ల వర్షం) కురిసింది. భారీ గాలుల కారణంగా షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఎగిరిపోయాయి. కొన్ని రేకుల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

మొదటి పేజీ తరువాయి

దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు..

భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు' అని పేర్కొన్నారు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..

## రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో

## ఎపిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 10,57,899 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 5,31,275 మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి నుంచి అంటే మంగళవారం నుంచి మొదలయ్యే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం1,537 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎలాంటి గాడ్జెట్‌లకు అనుమతి లేదని ఇప్పటికే విద్యార్థులకు బోర్డు స్పష్టం చేసింది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది. అలాగే ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యా సంవత్సరంలో చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో మొదటి సంవత్సరం గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, హిస్టరీ స్జబెక్టులకు 32 పేజీల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. మిగిలిన, బ్యాక్‌లాగ్ స్జబెక్టులకు, రెండో సంవత్సరం అన్ని స్జబెక్టులకూ 24 పేజీల బుక్‌లెట్‌ను అందజేయనున్నారు. ఈ బుక్‌లెట్‌లోనే విద్యార్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు.విద్యార్దులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకెళ్లకుండా పరిశీలించి లోపలికి అనుమతించారు. బాలురు కు పురుషులు, బాలికలకు మహిళా సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి పరీక్ష కావడంతో విద్యార్దులు వెంట తల్లి తండ్రులు వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లారు..విద్యార్దులు ఉత్సాహంగా ఒకరిని ఒకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ లోపలికి వెళ్ళారు. ఉదయం చేరుకున్న విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్స్ నెంబర్ల సరి చూసుకొని పరీక్ష కేంద్రం లోపలికి వెళ్ళారు.

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై ఏపీసీసీ చీఫ్ ధ్వజం

మొదటి పేజీ తరువాయి

కిడ్నీ సమస్యతో పరిస్థితి విషమించి ఎనిమిది మంది ఆసుపత్రుల్లో చేరడం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సానుభూతి తెలుపుతూ, కూటమి ప్రభుత్వాన్ని పలు డిమాండ్లు చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి తక్షణం మెరుగైన వైద్యసేవలు అందించాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కల్తీ పాల సరఫరాపై నిజాలు నిగ్గుతేల్చేందుకు ఉన్నత స్థాయి కమిటీ నియమించి దర్యాప్తు ముమ్మరం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల సంఖ్య పెరగకుండా తక్షణం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

## కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం జీవించి ఉన్న వెయ్యి మంది వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కోట్లాది రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి బకాయిలను త్వరితగతిన చెల్లించాలని ప్రశాంతి రెడ్డి కోరారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

"ఉద్యోగుల ఆరోగ్య భద్రత, ప్రమాదాల విషయంపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు, పింఛనర్లకు భారం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. రాష్ట్రంలో 7.56 లక్షల మంది ఉద్యోగులు, పింఛనర్లు ఉన్నారు.ఉద్యోగి చనిపోతే రెగ్యులర్ బెనిఫిట్లతో పాటు అదనంగా రూ.10 లక్షలు వచ్చేలా పథకం తీసుకొస్తాం. 17.7 లక్షల మంది ఉద్యోగులు, పింఛనర్లకు డిజిటల్ హెల్త్ ఎంప్లాయ్ కార్డులు అందజేస్తాం. 1998 వ్యాధులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 652 ఆస్పత్రుల్లో చికిత్స అందేలా ఏర్పాట్లు చేస్తాం. రాబోయే 2-3 రోజుల నుంచి ఎంప్యానల్ ఆస్పత్రుల్లో చికిత్సకు ఏర్పాట్లు చేస్తాం. ఉద్యోగుల బేసిక్ పే నుంచి 1.5 శాతం ట్రస్టుకు జమ అయ్యేలా చర్యలు చేపడతాం. ఉద్యోగుల నుంచి రూ.528 కోట్లు సేకరిస్తాం. దీనికి అదనంగా ప్రభుత్వం మరో రూ.528 కోట్లు జత చేసి.. ట్రస్టు ఖాతాలో జమ చేస్తుంది. సీఎస్, సభ్యుల ఆధ్వర్యంలో ట్రస్టు నిర్వహణ ఉంటుంది" అని మంత్రి పొంగులేటి వివరించారు.

## తిరుమల క్యూలైన్‌లో పాముకాటు ప్రచారం.. అసలు వాస్తవం ఇదీ!

మొదటి పేజీ తరువాయి

తిరుమల క్యూలైన్‌లో ఓ భక్తురాలు పాముకాటుకు గురైనట్లు జరుగుతున్న ప్రచారాన్ని తితిదే(టీటీడీ) ఖండించింది. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు వాస్తవంగా అక్కడేం జరిగిందో వివరిస్తూ ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం సైతం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

"తిరుమల క్యూలైన్‌లో భక్తురాలు పాముకాటుకు గురైనట్లు కొందరు చేస్తున్న ప్రచారంలో నిజం లేదు. వాస్తవానికి జరిగింది ఏమిటంటే.. వరంగల్‌కు చెందిన శరత్ బాబు, మౌనిక దంపతులు ఆదివారం (ఫిబ్రవరి 22) రాత్రి స్వామి దర్శనం కోసం టాక్సీలో ఎస్వీ మ్యూజియం వద్దకు వచ్చారు. ఆర్.బి.సెంటర్ పార్కింగ్ ఏరియా వద్దకు రాగానే తన కాలికి పసుపు రాసుకునే ఉద్దేశంతో మౌనిక కారు నుంచి కిందకు దిగారు. ఆ సమయంలో తన కాలికి ఏదో తాకడంతో ఆమె భయంతో గట్టిగా అరిచారు. వెంటనే ఆమె భర్త శరత్ బాబు వెతికి చూడగా అక్కడ ఒక పాము పిల్ల కనిపించింది.

దీంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది మౌనికను తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. భక్తురాలిని పరీక్షించిన వైద్యులు ఆమె పాముకాటుకు గురికాలేదని నిర్ధారించారు. అయినప్పటికీ ఆమె శ్రేయస్సుని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తగా తిరుపతిలోని స్విమ్స్‌లో చేర్చారు. స్విమ్స్ వైద్యులు సైతం ఆమె పాము కాటుకు గురికాలేదని చెప్పారు. అలాగే, అక్కడ కనిపించిన పాము కూడా విషపూరితం కాదని తేలింది. ఈ ఘటన జరిగిన వెంటనే తితిదే సిబ్బంది స్పందించిన తీరుకు ఆ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఉదయం ఆ దంపతులు స్వామిని దర్శించుకున్నారు. జరిగింది ఇదీ. అందువల్ల కొందరు చేస్తున్న ఫేక్ ప్రచారాలను భక్తులు నమ్మొద్దు" అని విజ్ఞప్తి చేసింది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

# ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్




**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి**

శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు నర్సింగ్ ,అమెన్పూర్ , పటాన్చెరువు, మియాపూర్ శేరిలింగంపల్లి సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 9, నర్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 1 , మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 3 మరియు అమెన్పూర్ సర్కిల్ 2 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:23,**

ప్రజావాణి కార్యక్రమము లో వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు, సమస్యలను కలెక్టర్ తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు, అట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచ కుండా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ రైలులో ఎవరైనా ప్రయాణించాలంటే ఒక్క రాత్రికి రూ.2 లక్షలు



**భారతీయ వెలుగు హైదరాబాద్**

భారతదేశంలో అత్యంత విలాసవంతమైన రైలు 'ప్యాలెస్ ఆన్ వీల్స్' కోటీశ్వరులకు మాత్రమే అందుబాటులో ఉండే రాజభోగాలను అందిస్తుంది. ఇందులో ఒక రాత్రి బసకు కేబిన్ రకాన్ని బట్టి రూ. 70 వేల నుంచి ఏకంగా రూ. 3 లక్షల వరకు ఖర్చవుతుంది. లగ్జరీ హోటల్ను తలపించేలా సూపర్ డీలక్స్, ప్రెసిడెన్షియల్ సూట్ వంటి వసతులు ఉంటాయి. సామాన్య కుటుంబం ఏడాది పొడవునా గడిపే ఖర్చు ఈరైలులో ఒక్కరోజు ప్రయాణానికే సరిపోవడం దీని ప్రత్యేకత.


# అనంతగిరికి వచ్చిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:23,**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు బట్టి విక్రమార్క హరిత రిసార్ట్ కు విచ్చేసినందున పుస్తకం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా, అనంతగిరి హరితా రిసార్ట్స్ లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి పుష్ప గుచ్ఛం అందించి, స్వాగతం పలికిన వారిలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభాస్, అల్లు అర్జున్తో రాజమౌళి తదుపరి చిత్రం.. భారీ మల్టీస్టారర్?



దర్శకుడు రాజమౌళి తన తదుపరి చిత్రంగా ప్రభాస్, అల్లు అర్జున్లను కలిపి ఒక భారీ మల్టీస్టారర్ సినిమా చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం మహేష్ బాబుతో 'వారణాసి' సినిమా చేస్తున్న రాజమౌళి, ఈ సినిమా తర్వాత ఈ ప్రాజెక్టు పట్టాలెక్కించే అవకాశం ఉంది. ' త్రిబుల్ ఆర్' తర్వాత మరోసారి ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టేలా సినిమా తీయాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ సినిమాలో వీరిద్దరూ హీరోలుగా ఉంటారా లేదా అనేది తెలియాల్సి ఉంది.'వారణాసి' సినిమా విజయంపై కూడా ఈ ప్రాజెక్ట్ ఆధారపడి ఉందని తెలుస్తోంది.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**– పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

జిల్లావ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కె.ఎల్. పురంలోని శ్రీ లక్ష్మీగణపతి జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న గదులను సందర్శించి, వారికి కల్పించిన వసతులపై అధికారులను ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్కు ఎక్కడా అవకాశం లేకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. పరీక్షల నిర్వహణలో ఏవైనా లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు.

# అప్రమత్తంగా ఉండండి.. తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ!

**భారతీయ వెలుగు హైదరాబాద్**

రాష్ట్రంలో వాతావరణం అనూహ్యంగా మారుతోంది. వేసవి సమీపిస్తున్న తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, గాలిలోని తేమ కారణంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

సోమవారం రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ పరిస్థితి ఎలా ఉండబోతుందో వాతావరణ శాఖ తన నివేదికలో పేర్కొంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ వాసులకు నేడు మిశ్రమ వాతావరణం ఎదురుకానుంది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు కాస్త ఇబ్బంది పడే అవకాశం ఉంది. నగరంలో గరిష్ట ఉష్ణోగ్రత 31.7ిజ గా, కనిష్ట ఉష్ణోగ్రత 22.3ిజ గా నమోదయ్యే అవకాశం ఉంది.

ఉదయం నుండి ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. మధ్యాహ్నం తర్వాత ఉక్కపోత పెరిగే అవకాశం ఉండగా, సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు.

గాలి నాణ్యత: హైదరాబాద్లో గాలి నాణ్యత సూచీ 140–150 మధ్య నమోదవుతోంది, ఇది 'అనారోగ్యకరమైన' విభాగంలోకి వస్తుంది. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వచ్చేటప్పుడు మాస్కులు ధరించడం ఉత్తమం.బి




**తెలంగాణ రాష్ట్రవ్యాప్త నివేదిక: 17 జిల్లాలకు ఎల్లో అలర్ట్!**

రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు, మధ్య జిల్లాలపై ఉపరితల ఆవర్తన ప్రభావం ఎక్కువగా ఉండనుంది. భారత వాతావరణ శాఖ తాజా బులెటిన్ ప్రకారం, నేడు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది.

**ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు**

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి మరియు నాగర్ కర్నూల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది. ఈ ప్రాంతాల్లో గంటకు 30–40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

**ఉత్తర తెలంగాణలో వడగండ్ల వాన సూచన**

ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడా వడగండ్ల వాన కురిసే అవకాశాలు ఉన్నాయి.

**రైతులకు, ప్రజలకు ముఖ్య సూచనలు**

అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు:

పంటల భద్రత: ప్రస్తుతం పంటలు కోత దశలో ఉన్నందున, రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలి. ఆరబోసిన ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పడం మంచిది.

విద్యుత్ స్తంభాలు: ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు విద్యుత్ స్తంభాల కింద లేదా చెట్ల కింద నిలబడకూడదు. పశువులను సురక్షితమైన పాకలలో ఉంచాలి.

ఆరోగ్య జాగ్రత్తలు: పగలు ఎండ, రాత్రి వేళ చలిగాలులు ఉండటం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పిల్లలు మరియు వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి.

**రాబోయే రోజుల్లో..**

ఈ అస్థిర వాతావరణం ఫిబ్రవరి 25 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఆ తర్వాత క్రమంగా మేఘాలు తొలగి, ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమవుతుంది. మార్చి మొదటి వారం నుండి ఎండల తీవ్రత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# తండ్రీ కొడుకుల మధ్య బంధమే.. మా ఈ సన్ఆఫ్ (s/o) సినిమా – నిర్మాత సాయి సింహాద్రి

**– సన్ ఆఫ్ సినిమా సక్సెస్ ఖాయం**
**– నిర్మాత సాయి సింహాద్రి**

**శ్రీకాకుళం :**

కుటుంబ బంధాలు, ముఖ్యంగా తండ్రి,కొడుకుల మధ్య ఉండే ఆప్యాయత, భావోద్వేగాలను ప్రతిబింబించే కథాంశంతో రూపొందిన "సన్ ఆఫ్" చిత్రం ఈ నెల 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుందని నిర్మాత సాయి సింహాద్రి తెలిపారు.ఈయన శ్రీకాకుళం నగరంలోని 99 టైం స్క్వేర్ హోటల్లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రి బ్యానర్ పై నిర్మితమైన ఈ చిత్రంలో శ్రీకాకుళం జిల్లా హిరమండలం ప్రాంతానికి చెందిన యువహీరో ప్రధాన పాత్రలో నటించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని, స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగిస్తోందని తెలిపారు.

ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన దర్శకుడు బత్తల సతీష్ మాట్లాడుతూ ఇది కేవలం వినోదాత్మక చిత్రం మాత్రమే కాకుండా, ప్రతి తండ్రి కొడుకు కలిసి చూడవలసిన భావోద్వేగ కుటుంబ కథా చిత్రం అని తెలిపారు. ఆధునిక కాలంలో తరం తేడాల కారణంగా తగ్గిపోతున్న కుటుంబ బంధాలను, తండ్రికొడుకు మధ్య ఉండే ప్రేమ, బాధ్యత, త్యాగం వంటి విలువలను ఈ చిత్రంలో హృదయాన్ని తాకే విధంగా చూపించామని అన్నారు. చిత్రంలో తండ్రి పాత్రలో ప్రముఖ నటుడు వినోద్ కుమార్ తన అనుభవాన్ని ప్రతిబింబిస్తూ అద్భుతమైన నటన కనబరిచారు. ఆయన పాత్ర కథకు ప్రధాన బలంగా నిలుస్తుందని చిత్రబృందం తెలిపింది. తండ్రిగా ఆయన చూపించిన భావోద్వే గాలు ప్రేక్షకులను కదిలించేలా ఉంటాయని, కుటుంబ ప్రేక్షకులకు ఈ చిత్రం ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ చిత్రంలో హిరమండలం, పర్లాకిమిడి ప్రాంతాలకు చెందిన పలువురు కళాకారులు, సాంకేతిక నిపుణులు పాల్గొనడం మరో ప్రత్యేకత. స్థానిక ప్రాంతాల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ చిత్రం ద్వారా శ్రీకాకుళం జిల్లా యువతకు సినీ రంగంలో మరింత అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ సమావేశంలో హీరోయిన్ మీరారాజ్, హాస్య నటుడు సంతు ముంజేటి, డోల అప్పన్న, ప్రవీణ్ తిత్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు అలర్ట్..!

**– అన్ని ఆర్జిత సేవలు, అభిషేకాలు రద్దు..**

**భారతీయ వెలుగు ప్రతినిధి శ్రీశైలం**

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీశైలంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తి అయినా.. శ్రీమల్లిఖార్జున ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. క్యూలైన్లతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. భక్తుల రద్దీతో స్వామి, అమ్మవార్ల మామూలు అర్జిత, అభిషేకాలు కూడా అధికారులు రద్దు చేశారు.

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీశైలంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తి అయినా.. శ్రీమల్లిఖార్జున ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. క్యూలైన్లతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. భక్తుల రద్దీతో స్వామి, అమ్మవార్ల మామూలు అర్జిత, అభిషేకాలు కూడా అధికారులు రద్దు చేశారు.

నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం భక్తులు పోటెత్తారు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. మల్లన్నస్వామి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భారీగా తరలి వచ్చిన భక్తులతో క్షేత్రమంత జనసంద్రంతో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు వేకువ జామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శించుకంటున్నారు. క్యూలైన్స్లో దర్శన కంపార్టుమెంట్లలో భక్తులు భారీగా బారులు తీరారు.




శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుంది.

మరోపక్క భక్తులు రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారాల్లో అన్ని ఆర్జిత, అభిషేకాలు, కుంకుమార్చన నిలుపుదల చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. సామాన్య భక్తులకు ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఆన్లైన్లో విఐపి బ్రేక్ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు 2 విడతలుగా దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం 7:30 రాత్రి 9 గంటలకు మాత్రమే బ్రేక్ స్పర్శ దర్శనానికి అనుమతిస్తున్నారు అధికారులు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనార్థమై క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం, బిస్కెట్స్, మంచినీరు అందిస్తున్నామని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

**చంద్రగ్రహణం ప్రభావం..!**

చంద్రగ్రహణం ప్రభావం దృష్ట్యా మార్చి 3వ తేదీన శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం మూసివేయనున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు అధికారికంగా ప్రకటించారు. గ్రహణ వేళలో ఆలయ ద్వారాలు, ఉపాలయాలు మూసివేయడంతో పాటు అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ముందస్తుగా ఈ మార్పులను గమనించి తమ దర్శన ప్రణాళికలు చేసుకోవాలని ఆలయ అధికారులు తెలిపారు. చంద్రగ్రహణం దృష్ట్యా మార్చి 3న ఉదయం 6 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు ప్రధాన ఆలయ ద్వారాలు పూర్తిగా మూసివేయనున్నారు.

అయితే తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాత సేవ, ప్రాతఃకాల పూజలు యథావిధిగా నిర్వహిస్తారు. ఉదయం 4:30 నుంచి 5:30 వరకు మాత్రమే భక్తులకు అలంకార దర్శనం కల్పించనున్నారు. గ్రహణ సమయం ముగిసిన అనంతరం రాత్రి 7:30 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత రాత్రి 9 గంటల నుంచి 10:30 గంటల వరకు భక్తులకు తిరిగి దర్శనావకాశం కల్పిస్తారు. ఈ నేపథ్యంలోనే అన్ని ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. ఇక, ప్రముఖ పరివార ఉపాలయాలు కూడా గ్రహణం సమయంలో మూసివేయనున్నట్లు వెల్లడించారు. దీంతో శ్రీశైల క్షేత్రంలోని అన్ని ఆలయాల్లో సేవలు గ్రహణ వేళల్లో పూర్తిగా నిలిచిపోనున్నాయి.

# ఇంటర్ హాల్టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు...

**– బిఆర్ఎస్వి నేత అశ్వంత్ కుమార్ హెచ్చరిక**

భారతీయ వేలకు ప్రతినిధి కూకట్పల్లి ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అనే సమాచారం మేరకు సోమవారం బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ స్థానిక బి ఆర్ ఎస్ వి నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసారు. హాల్ టికెట్స్ ఇవ్వని పలు విద్యా ర్థులకు దగ్గరుండి హాల్



టికెట్లు ఇవ్వాలని సంస్థ యాజమాన్యాన్ని విజ్ఞప్తి మేరకు ఇప్పిం చారు.ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని యజమాన్యాలకు డిమాండ్ చేశారు.ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు సహకరించాలని, లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలకు హెచ్చరించారు.

భారతీయ వెలుగు
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వికారాబాద్ పోలీసుల ప్రభంజనం, స్వర్ణ, రజత, కాంశ్యం15 పతకాలు స్వాధీంచిన విజేతలు

**– ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా**





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:23,**
ఇటీవల సైబరాబాద్ వేదికగా నిర్వహించిన,4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ "గేమ్స్/స్పోర్ట్స్ మీట్-2026"లో చార్మినార్ జోన్ తరపున పాల్గొని, అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల్లో వికారాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని మొత్తం 15 పతకాలను గోల్డ్-1 సిల్వర్-7 బ్రాంజ్-7 సాధించి జిల్లా ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో చాటారు. ముఖ్యంగా, అథ్లెటిక్స్ విభాగంలో కె. స్వాతి హైజంప్‌లో బంగారు పతకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వెండి పతకాలు సాధించిన వారిలో బాడ్మింటన్ డబుల్స్‌లోడీసీర్బీ, సిఐపి నవీన్ కుమార్, వెయిట్ లిఫ్టింగ్ (60Kg)లో కె. స్వాతి, ఆర్మ్ రెస్లింగ్ (100ఖస్త్ర)లో బి. నర్సింహులు, ఆర్మ్ రెస్లింగ్ (85Kg)లో మహేందర్, ఆర్మ్ రెస్లింగ్ (60Kg) తైక్వాండో (60Kg) విభాగాల్లో శ్రీనివాస్, బాక్సింగ్ (65Kg)లో రెహమతుల్లాలు ఉన్నారు. అలాగే, కాంస్య పతక విజేతలలో ఆర్మ్ రెస్లింగ్ (65Kg)లో బి.కావ్య, ఆర్మ్ రెస్లింగ్ (55Kg)లో స్వాతి, వాటర్ స్పోర్ట్స్ (కనోయింగ్ 200 మీటర్లు)లో మన్సూర్, స్విమ్మింగ్ (100 మీటర్లు) లో రవీందర్, హ్యామర్ త్రోలో ఆనంద్, బాక్సింగ్ (70Kg)లో ప్రకాష్, మహిళల ఖో-ఖో జట్టు (3వ స్థానం) నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ "నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణలో బిజీగా ఉంటూ, విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ, క్రీడల పట్ల మక్కువతో సమయం కేటాయించి పతకాలు సాధించడం నిజంగా గర్వకారణం. ఒక పోలీస్ అధికారికి వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం చాలా ముఖ్యం. క్రీడలు ఈ రెండింటిని పెంపొందించడమే కాకుండా మనలో టీమ్ వర్క్ జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణను నింపుతాయని అన్నారు.గెలుపోటముల కంటే క్రీడల్లో పాల్గొనడం, మన ప్రతిభను నిరూపించుకోవడమే ముఖ్యం అన్నారు. ఈ గెలుపు కేవలం మీకు మాత్రమే కాదు, చార్మినార్ జోన్ వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ మొత్తానికి గర్వకారణం" అని, మీరు సాధించిన ఈ పతకాలు తోటి సిబ్బందికి పెద్ద స్ఫూర్తినిస్తాయని, భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని, జాతీయ స్థాయిలో కూడా మన జిల్లా పేరు మారుమోగేలా మీరు కృషి చేయాలని" ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆర్. ఐ డేవిడ్ విజయ్ కుమార్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**భారతీయ వెలుగు శ్రీకాకుళం :**
శ్రీకాకుళం జిల్లాలో నేటి (సోమవారం) నుంచి ప్రారంభమైన వార్షిక ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు పలు పరీక్షా కేంద్రాలను పోలీసు అధికారులు సందర్శించారు.
ఈ క్రమంలో అదనపు ఎస్పీ శ్రీ పి. శ్రీనివాసరావుతో పాటు పలువురు డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పరీక్షా కేంద్రాలను సందర్శించి కేంద్రాల ఆవరణంలో తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అనుకూల పరిస్థితులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు ఇతర కమ్యూనికేషన్ కేంద్రాలు పరీక్షలు పూర్తయ్యేంతవరకు తెరవకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలుగా సమన్వయంతో చర్యలు చేపడుతోంది.

# గంజాయి, మత్తు పదార్థాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు .... సిఐ శరత్ బాబు

**– డ్రగ్స్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ...**





**భారతీయ వెలుగు కారం పూడి**
పల్నాడు జిల్లా : కారంపూడి మండలం పరిధిలోని స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో డగ్స్ వద్దు బ్రో నినాదంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు..
రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఈగల్ టీం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అన్ని పాఠశాలలు, కళాశాలలోనూ ప్రత్యేక సదస్సులు పోలీస్ శాఖ నిర్వహిస్తుంది..
సోమవారం జరిగిన సదస్సులో కారంపూడి సర్కిల్ సి ఐ శరత్ బాబు మాట్లాడుతూ గంజాయి తంబాకు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే ఆనార్థాలను పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు..
మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనర్థాలను తల్లిదండ్రులకు, మీ ప్రాంతంలోని తెలిసిన వారికి వివరించాలని విద్యార్థులను ఆయన కోరారు..డ్రగ్స్ వద్దు..చదువు ముద్దు అనే నినాదంతో ప్రతిఒక్క విద్యార్థి డ్రగ్స్ కు దూరంగా ఉంటూ చదువుకొని తల్లితండ్రులకు మంచి గౌరవం తెచ్చేలా ప్రతిఒక్క విద్యార్థి ఉన్నత స్థానాలను అధిరోహించాలని,డ్రగ్స్ కు అలవాటు పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు.ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ అనే నినాదంతో స్కూల్స్, కళాశాలల చుట్టూపక్కల 100 మీటర్ల పరిధిలో అమ్మకాలు జరిపే షాపులు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..
ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండంట్ అనిల్ కుమార్, ఈగల్ టీమ్ బృందం, సిబ్బంది రామకృష్ణ, సురేష్, మల్లీశ్వరి,జానీ తదితరులు పాల్గొన్నారు.

# లారీ బీభత్సం..

**-నెల్లూరులో ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ..**



**భారతీయ వెలుగు/ఎస్.పి.ఎస్. ఆర్.నెల్లూరు.**
నెల్లూరు హైవేపై వారధి సెంటర్ వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ సిమెంట్ లారీ అదుపుతప్పి పక్కనే ఉన్న ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో మౌలాలి, మస్తానమ్మ అనే ఇద్దరికి గాయాలయ్యాయి. గాయల పాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ అప్రమత్తంగా ఉండి, నిద్రమత్తులోనే ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

# ఉద్యమ నాయకురాలు జె ఈశ్వరి బాయి

**– జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 23**
**– ఇస్మాలప్ప అడ్వకేట్, మాల మహా నాడు రాష్ట్ర కార్యదర్శి**





**జహీరాబాద్ ఫిబ్రవరి 23:**
తెలంగాణాకు చెందిన అగ్రగణ్య దళిత, మహిళా నాయకురాలు, మాజీ శాసనసభ్యురాలు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు. కుల వివక్షకు, బానిసత్వానికి వ్యతిరేకంగా, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె దశాబ్దాల పాటు చేసిన పోరాటం, ముఖ్యంగా అసెంబ్లీలో ఆమె గొంతు ఎలుగెత్తిన తీరు ఆమెను 'గొప్ప నాయకురాలు అని ప్రముఖ న్యాయ వాది, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి అన్నారు. సోమవారం రంజోల్ గురుకుల బాలికల పాఠశాల లో ఈశ్వరి బాయి వర్ధంతి ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్మాలప్ప మాట్లాడుతు...తరతరాలుగా బానిసత్వంలో, వెట్టిచాకిరిలో మగ్గుతూ బాధలనుభవిస్తున్న బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించి ఉద్యమాలలో పాల్గొన్నారని,బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కృషి చేసిందన్నారు. రెడ్ క్రాస్ సొసైరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అధ్యక్షురాలిగా, తొలిదశ తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడిన తెలంగాణ పోరాట సమితి ఉపాధ్యక్షులుగా పనిచేసి జైలు శిక్షననుభవించిన మహామహిళ అని ఆమె సేవలను కొనియాడారు.
ఈమె 1918 డిసెంబర్ 1వ తేదీన నాటి నిజాం సంస్థానం (నేటి తెలంగాణ రాష్ట్రంలోని) సికింద్రాబాద్ లోని చిలకలగూడలో జన్మించారు. బల్లెపు రాములమ్మ, బలరామస్వామిల కుమార్తె ఈమె. బలరామస్వామి 'నిజాం స్టేట్ రైల్వేశాఖ'లో పనిచేశారు. తను చేసేది చిరుద్యోగమైనా

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు.. 888 మంది గైర్హాజరు: ఆరివో



**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**
నెల్లూరు జిల్లాలో మొదటి రోజు ఇంటర్ పరీక్ష ఎక్కడ మాల్ ప్రాక్టీస్కు తావు లేకుండా ప్రశాంతంగా ముగిసినట్లు ఆరోవో వరప్రసాదరావు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 81 కేంద్రాలలో 27,613 మంది విద్యార్థులకు గాను 888 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు, అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు.

# నాగర్‌కర్నూల్ ఘటనపై సీఎం దృష్టికి... న్యాయం కోరుతూ గుజ్జ సత్యం లేఖ

**– బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం డిమాండ్**




**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 23:**
నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన పసిపాప మృతి ఘటనపై రాజకీయ, సామాజిక వర్గాల్లో ఆందోళన కొనసాగుతున్న వేళ, ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం. ఈ ఘటనపై తక్షణ, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు.
మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణలో రజక కుటుంబానికి చెందిన రెండు నెలల శిశువు మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బాధిత కుటుంబాన్ని స్వయంగా నాగర్‌కర్నూల్‌లో కలిసి పరామర్శించిన గుజ్జ సత్యం, వారి వేదనను తెలుసుకుని సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో ముఖ్యమంత్రికి లేఖ పంపినట్లు తెలిపారు.
లేఖలో సంఘటనపై నిష్పాక్షికంగా, వేగవంతంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు ప్రక్రియలో ఎటువంటి ప్రభావాలు లేకుండా పారదర్శకత పాటించాలని ప్రభుత్వాన్ని కోరారు. "చిన్నారి ప్రాణం పోయిన ఘటనను సాధారణంగా తీసుకోరాదు. ఇది సమాజ మనస్సాక్షిని కదిలించిన విషాదం," అని ఆయన పేర్కొన్నారు.
బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం ప్రకటించాలని, కుటుంబంలోని ఒక అర్హుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గృహ పథకాల కింద ఇల్లు మంజూరు చేయాలని, ఘటనకు సంబంధించి బాధ్యత వహించిన స్థానిక ప్రజాప్రతినిధులపై విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్‌తో సహా పరిపాలనా చర్యలు తీసుకోవాలని సూచించారు.
వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో బీసీ వర్గాలకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని గుజ్జ సత్యం అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ ఘటనపై ప్రభుత్వం తీసుకునే చర్యలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగాఎదురుచూస్తున్నారు.
సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్ రాజు నేత, ఓయూ జేఏసీ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు వంశీ నేత , ఓయు జెఏసి చైర్మన్ బాలకృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్య డ్రైవింగ్ తో మృతి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనం నడిపి ఎదురుగా మోటారు సైకిల్ పై వస్తున్న పడాల రామకృష్ణారెడ్డి దివ్యజ్యోతి దంపతులను పువ్వల కైలాసరావు ఢీకొట్టడంతో గాయాల పాలయ్యారు. కైలాసరావు రోడ్డు మీద పడటంతో తలకు గాయాలై మృతి చెందడం జరిగిందని ఎస్సై ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం రాత్రి సుమారు 9:30 గంటలకు అర్తమూరు నుండి చెల్లూరు వెళుతుండగా పులగుర్త వెంకటరెడ్డి ఇటుకల బట్టీ వద్ద సంఘటన చోటు చేసుకుందని తెలిపారు. మృతుడు కైలాసరావు స్వగ్రామం పార్వతీపురం జిల్లా గుమ్మల లక్ష్మి మండలం రేగడి అని అర్తమూరు డైరీ ఫామ్ లో పని చేస్తున్నట్టు ప్రకటనలో తెలిపారు. ఏఎస్ఐ దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

# 17వ వార్డులో ‘లో ఓల్టేజీ” సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ పొన్నం స్వరూప- రాజయ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 23**
స్టేషన్ఘన్పూర్ పట్టణంలోని 17వ వార్డులో గత కొంతకాలంగా ‘లో వోల్టేజ్” సమస్యతో వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న 17వ వార్డు కార్పొరేటర్ పొన్నం స్వరూప–రాజయ్య ఎలక్ట్రిసిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం దిశగా అదనంగా మరో 25 కెవి ట్రాన్స్ఫార్మర్ ను సోమవారం ఏర్పాటు చేసి, 17వ వార్డులో నెలకొన్న లో ఓల్టేజ్ సమస్య ను కార్పొరేటర్ పరిష్కరించారు. ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న తమ సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ పొన్నం స్వరూప–రాజయ్యకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఘన్పూర్ పి శంకర్, లైన్మెన్ శ్రీధర్, అసిస్టెంట్ లైన్మెన్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పొన్నం రమేష్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్ అశోక్, కాలనీ వాసులు నాగరాజు, నీల, పరశురాములు, వేముల రాము, పెసర కొమరమ్మ, నీల, హరిత, దొంతర బోయిన రాజమణి, నక్క కొమురమ్మ, సతీష్, చంద్రయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట్ల నరేందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 23**
స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి తీవ్ర అనారోగ్యంతో హన్మకొండ లోని ప్రయివేట్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలియసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం అస్పత్రికి వెళ్లి నరేందర్ రెడ్డిని పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నరేందర్ రెడ్డి నాకు అత్యంత సన్నిహితుడని, ఆయన ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, నీల గట్టయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

» స్వేరోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మంద శ్యామ్

**భారతీయ వెలుగు దుగ్గొండి, ఫిబ్రవరి 23**





విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని, ఒత్తిళ్లను అధిగమించాలని స్వేరోస్ రాష్ట్ర నాయకులు మంద శ్యామ్ అన్నారు. దుగ్గొండి మండలం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు వరంగల్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బందెల తేజస్విని, స్వేరోస్ వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ అంబాల అఖిల్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు ఆందోళనకు గురి కావద్దని విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ మంజుల, సీ ఆర్ టి లు శ్రావణి స్పందన, సంధ్య, అనూష స్రవంతి,లావణ్య విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

▪ తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ



**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 23**
రెండు నెలల చిన్నారి మృతి చెందిన కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు నెలల శిశువు మరణానికి కారణమైన వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై జాతీయ మావన హక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వసంత నగర్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం







**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ డివిజన్లో నీ బుద్ధాస్ వర్టిక్స్ క్లాసిక్ అపార్ట్మెంట్స్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. బసవతారకం హాస్పిటల్ డాక్టర్ ప్రేరణ మాట్లాడుతూ ఈ క్యాన్సర్ అనేది అవగాహనతో స్క్రీనింగ్ ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకోవచ్చని ఒకవేళ వ్యాధి ఉన్నట్లయితే ముందుగా మెడిసిన్ తీసుకోవడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందుగానే అరికట్టవచ్చని ప్రతి మహిళ ప్రతి మగవారు భయంతో కాకుండా బాధ్యతగా ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. సుమారు 250 మంది స్త్రీ పురుషులకు క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ మందలపు సాయిబాబా చౌదరి ఆధ్వర్యంలో గత 20 సంవత్సరములుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కరోనా టైంలో కూడా కాలనీలో సోడియం హైపోక్లోరైడ్ పిచికారి చేయించారని పేద ప్రజలకు నిత్య అవసర వస్తువులు పంచిపెట్టడం చేశారని అనునిత్యం ప్రజల్లో ఉంటారని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలను ఇవ్వాలని రాబోయే రోజుల్లో మంచి ప్రజాప్రతినిధిగా చూడాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రేరణ, ప్రవల్లిక, సౌమ్య, సిమ్రాన్, అబ్దుల్, రేఖ రాజు, గోవర్ధని, వేణు వర్మ, గణేష్, కృష్ణంరాజు, రంగరాజ, కాజా నవీన్, రత్నాకర్, త్రినాధ్, సురేష్, గోపాల్ నగర్ సైదుబాబు, నందమూరి కిషోర్, ప్రసాద్, హరి, శ్రీధర్, తేజ, వీరబాబు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతాం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.
మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలైందని గొప్ప చరిత్ర కలిగిన మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని అన్నారు.
పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించింది అని అన్నారు.
కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లని, కూకట్ పల్లి నియోజకవర్గంలో అక్రమ కట్టడాల అరికట్టాలని, రోడ్ల మరమత్తులు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దీనిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# నాగర్‌కర్నూల్ ఘటనపై సీఎం దృష్టికి... న్యాయం కోరుతూ గుజ్జ సత్యం లేఖ

▪ బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం డిమాండ్

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 23**
నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన పసిపాప మృతి ఘటనపై రాజకీయ, సామాజిక వర్గాల్లో ఆందోళన కొనసాగుతున్న వేళ, ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం. ఈ ఘటనపై తక్షణ, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణలో రజక కుటుంబానికి చెందిన రెండు నెలల శిశువు మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బాధిత కుటుంబాన్ని స్వయంగా నాగర్‌కర్నూల్‌లో కలిసి పరామర్శించిన గుజ్జ సత్యం, వారి వేదనను తెలుసుకుని సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో ముఖ్యమంత్రికి లేఖ పంపినట్లు తెలిపారు. లేఖలో



సంఘటనపై నిష్పాక్షికంగా, వేగవంతంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు ప్రక్రియలో ఎటువంటి ప్రభావాలు లేకుండా పారదర్శకత పాటించాలని ప్రభుత్వాన్ని కోరారు. “చిన్నారి ప్రాణం పోయిన ఘటనను సాధారణంగా తీసుకోరాదు. ఇది సమాజ మనస్సాక్షిని కదిలించిన విషాదం,” అని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం ప్రకటించాలని, కుటుంబంలోని ఒక అర్హుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గృహ పథకాల కింద ఇల్లు మంజూరు చేయాలని, ఘటనకు సంబంధించి బాధ్యత వహించిన స్థానిక ప్రజాప్రతినిధులపై విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్‌తో సహా పరిపాలనా చర్యలు తీసుకోవాలని సూచించారు.
వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో బీసీ వర్గాలకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని గుజ్జ సత్యం అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ ఘటనపై ప్రభుత్వం తీసుకునే చర్యలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్ రాజు నేత, ఓయూ జేఏసీ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు వంశీ నేత , ఓయు జెఏసి చైర్మన్ బాలకృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# నేచురల్ సేంద్రియతో ఆరోగ్యకర జీవనానికి నాంది







»కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాపరెడ్డి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 23**
ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే సంకల్పంతో నేచురల్ సేంద్రియ సంతను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంత ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభించడమే కాకుండా, వినియోగదారులకు రసాయన రహితమైన స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యానికి మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విస్తృతంగా అమలవ్వాలని, ప్రజలు సేంద్రియ ఉత్పత్తుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన నేచురల్–సేంద్రియ సంత ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన, రసాయన రహిత ఆహారం అందించాలనే లక్ష్యంతో నేచురల్ సేంద్రియ సంతను నెలకొల్పడం అత్యంత అభినందనీయమని వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సంత రైతు--వినియోగదారుల మధ్య నేరుగా అనుసంధానంగా నిలిచి, ప్రజలకు న్యాయమైన ధరలు కల్పించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా మట్టిసారం పరిరక్షణ, పర్యావరణ సంరక్షణతో పాటు ప్రజారోగ్యానికి దీర్ఘకాల ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. ఇలాంటి సంతలు మరిన్ని ప్రాంతాల్లో విస్తరించాలని, ప్రజలు సేంద్రియ ఉత్పత్తుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల శ్రమకు గౌరవం చేకూర్చే ఈ ప్రయత్నం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతి, ప్రముఖులు శ్రీనివాస్, నేచురల్–సేంద్రియ ఆర్గనైజర్ బయ్య సారయ్య, ఆర్గనైజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

# మల్కాజిగిరి అభివృద్ధి కోసం మున్సిపల్ కమిషనర్ తో భేటీ ఎమ్మెల్యే

**మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 22**

మల్కాజిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం మున్సిపల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు మరియు పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతి పత్రాలు సమర్పించరు ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తక్షణం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు. చర్చించిన ముఖ్య అంశాలు: అదనపు ఏవో సి రోడ్ల నిర్మాణం సిఆర్ఎంపి కింద రోడ్ల నిర్మాణం మచ్చ బొల్లారం డివిజన్‌లోని ఏడు కాలనీలకు సంబంధించిన ట్రంక్ మెయిన్ నిర్మాణం చెరువుల ఆధునికరణ, పరిరక్షణ చర్యలు ఆర్కే పురం ఫ్లైఓవర్ నిర్మాణానికి రీ-అలైన్‌మెంట్ చేసి పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ వాసులకు మేలు కలిగే



విధంగా చర్యలు తీసుకోవాలని సూచనడిఫెన్స్ భూమిలో నివసిస్తున్న 16 మంది పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయడంమచ్చ బొల్లారం డివిజన్‌లోని హిందూ స్మశాన వాటికను పరిరక్షించి, అక్కడ ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను తక్షణం తరలించడం హిందూ, ముస్లిం స్మశాన వాటికలలో మౌలిక వసతులు కల్పించడం మరియు పరిరక్షణ చర్యలు పారిశుద్ధ్య కార్మికులను జనాభా ప్రాతిపదికన నియమించడం సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, పార్కులు వంటి అభివృద్ధి పనులకు తక్షణ మంజూరు చేయాలి జీహెచ్ఎంసీ లిమిటేషన్ మార్పుల నేపథ్యంలో ప్రజల సౌలభ్యం కోసం సర్కిల్ కార్యాలయాల్లో డివిజన్ సరిహద్దుల సవరణ ఎమ్మెల్యే మల్కాజిగిరి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడం తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్,జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, అమీనుద్దీన్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, ఉస్మాన్, గౌస్ ఇమ్రాన్, శ్రీధర్ గౌడ్, ఇబ్రహీం, హేమంత్ పటేల్, మారుతి ప్రసాద్, పవన్, ప్రశాంత్ రెడ్డి, జె.కే. సాయి కృష్ణ గౌడ్, బంటి, జనార్ధన్, అరవింద్, రాజేష్ గౌడ్, వెంకటేష్ తదితరులు, అలాగే సంబంధిత కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమనగల్లు ప్రజానీకానికి పాపిశెట్టి రాము ధన్యవాదాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.**

బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో 8మంది కౌన్సిలర్ లను గెలిపించిన ఆమనగల్లు ప్రజానీకానికి ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. ఆమనగల్లులో అధికారపక్షం బీజేపీ, కాంగ్రెస్ చేసే తప్పులను గుర్తించి ఎప్పటికప్పుడు నిలదీయాలన్నారు. ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద ఉన్న నమ్మకంతో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకండా ప్రజా విశ్వాసాన్ని చూరగొనాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే వరకు వదిలిపెట్టొద్దన్నారు.



అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గకుండా బీఆర్ఎస్‌ను ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# హజ్రత్ అబ్బాస్ దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా





## మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన వేడుకలు

**చింతపల్లి ఫిబ్రవరి 23:**

**భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న 57వ హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా, యూసుఫ్ పాషా వారు అతిథులకు పూలమాలలు, శాలువాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నాయకులు దర్గాను దర్శించుకొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి, నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సామరస్య వాతావరణంలో పండుగలు జరుపుకోవడం సమాజానికి శ్రేయస్కరమని పేర్కొన్నారు. భేదాభిప్రాయాలకు తావివ్వకుండా పరమత సహనం పాటిస్తూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఐకమత్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టం చేశారు. దర్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ సత్యం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావ్, నాయకులు వేముల బుచ్చయ్య, చేపూరి వెంకటయ్య, గనిపల్లి రాములు, సైదులు, మల్లయ్య, రామకృష్ణ, అబ్బయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఆనందోత్సాహాల మధ్య దివ్యంగా జరిగిన గోదావరి హారతి.







- కంచర్ల గోపన్న (భక్త రామదాసు) సేవా సమితి బిపిఎల్ వారి భక్తి సంగీత గానక చేరి.

**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ప్రారంభమైన గోదావరి హారతి.స్థానికులు, భక్తుల ఆనందోత్సాహాల మధ్య జై శ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్, గోదావరి మాతకు జై అంటూ భక్తులు చేస్తున్న నినాదాలతోఈఆదివా రం గోదావరి హారతి కార్యక్రమాన్ని పురోహితులు ఘనంగా నిర్వహించారు.

కంచర్ల గోపన్న సేవా సమితి బిపిఎల్ వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు కీర్తనలు వీనుల విందుగా ఆలపించారు. భద్రాచలం తాసిల్దార్ దంపతులు గోదావరి హారతి సందర్భంగా ప్రసాదం సమర్పించగా భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల రవికుమార్ ఆధ్వర్యంలో సురేష్ శర్మ, అశోక్ కుమార్ శర్మ, కాదంబరి కృష్ణ శర్మ, బుక్కపట్నం. రామాచార్యులు, సౌమిత్రి. శేషాచార్యులు, కంజర్ల. సుబ్రహ్మణ్యం, తేజ శర్మ, సాయి సూర్యశర్మ, మొదలగు వారు హారతులు సమర్పించారు.స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో, గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని వివాహకులు కోరారు.

# అగ్రకులాల అహంకారానికి చిన్నారి బలి

- రెండు నెలల చిన్నారి మృతి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 23 భారతీయ వెలుగు**

కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా అగ్రకుల అహంకారంతో జరిగిన దుర్ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం దారుణమని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల



కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవుని దర్శనానికి వెళ్లిన కుటుంబంపై జరిగిన దాడి అమానుషమని ఆయన ఖండించారు. ధార్మిక స్థలాల్లో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉన్నాయని ఎవరికైనా కులం వర్గం పేరుతో అడ్డంకులు సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో పాల్పడిన అగ్రకుల రెడ్డి వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నారి మృతి రాష్ట్రవ్యాప్తంగా కలచివేసే అంశమని బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం కల్పించాలని సూచించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# మావిళ్ళ మల్లేష్ మృతి బాధాకరం:-
# మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్





**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన మావిళ్ళ మల్లేష్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఎర్రారం గ్రామంలో మల్లేష్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.మల్లేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ రమావత్ వెంకట్రామ్,మాజీ వైస్ ఎంపీపీ

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23: డిండి :-**

ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం దాసరినెమిలిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 39వ బ్రహ్మోత్సవాలలో సోమవారం మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని





పెంపొందించుకోవాలని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి సుభాష్,స్థానిక సర్పంచ్ షేక్ రఫియా బషీర్, మాజి కో- అప్షన్ సభ్యులు జంగిర్,ఉప సర్పంచ్ రాం రెడ్డి,గంగిడి నరేందర్ రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ,లక్ష్మణ్,రామచంద్రం,బషీర్,శ్రీధర్,హనుమంత్ , భగవంతు,తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 27 & 28 తేదీలలో జరగ నున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, శ్రీరామ పట్టాభిషేకం వేడుకల ఏర్పాట్లపైసమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్.

**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

వచ్చే నెల 27 మరియు 28 తేదీలలో దివ్య క్షేత్రం భద్రాద్రిలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఈనెల 24 తేదీ మధ్యాహ్నం 3:00 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకంనకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు



కళ్యాణం తిలకించడానికి వస్తారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి సమగ్ర సమాచారముతో సంబంధిత జిల్లా అధికారులు ఈ యొక్క సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీకి తక్కువ జాతి ఓట్లు కావాలి కానీ తక్కువ జాతి ప్రజలు అక్కర్లేదా

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 23 భారతీయ వెలుగు**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీజేపీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ లీడర్లకు తక్కువ జాతి ఓట్లు కావాలి కానీ తక్కువ జాతి ప్రజలు అక్కర్లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు నాగర్ కర్నూల్ కుమ్మెర మల్లన్న జాతర లో పసి పాప మరణానికి కారణమైన నిర్వాహకులను అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా



కుమ్మెర మల్లన్న జాతరలో కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన సర్పంచ్ అధికార కులా హంకారముతో తుకారాం రెడ్డి .. తక్కువ జాతి వాళ్ళని రూమ్ లో వేసి కొట్టి 2 నెలల పాపని కాళ్ళతో తన్ని పాపా చావుకి కారణం అయ్యాడు.. కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలే లేకుండా పోయాయనుకుంటే ఇపుడు జాతి వివక్ష కూడా చూపి పాపా మరణానికి కారణం అయ్యారు. ఇలాటి కుళాహంకారం వున్నా వ్యక్తిని బాధ్యత గల పదవి నుండి తొలగించి శిక్ష పడేలా చేయాలని ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. కుల వివక్ష లేకుండా అందరు కలిసి మెలిసి ఉండాలని కోరారు

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం..

## తండోపతండాలుగా పాల్గొన్న భక్తజనం..

**మహేశ్వరం, ఫిబ్రవరి 23, భారతీయ వెలుగు న్యూస్:**

సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణోత్సవం వైభవంగా వేలాది భక్తజనం మధ్యన రంగ రంగ వైభవంగా నిర్వహించారు. గణపతి ప్రార్థన, మండప పూజ, ఆలయ బలి, పూర్ణాహుతి పూజలను నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవాన్ని భక్తులు కనుల పండుగగా వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి క్లైమెంట్ వారిచే ధూం ధాం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల పుష్పమ్మ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కంది అరుణ రమేష్, ఉప సర్పంచ్ రాఘవేందర్



రెడ్డి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం చైర్మన్ కంది రమేష్, మాజీ ఉపసర్పంచ్ బురమోని నరసింహా యాదవ్, నాయకులు రాజు యాదవ్, ఆంజనేయులు గౌడ్, రమేష్ యాదవ్, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్త బృందం, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీటిని అందించమే లక్ష్యం

- కౌన్సిలర్ ఎనుమల రమేష్

**భారతీయ వెలుగు ప్రతినిది పి**

మిషన్ భగీరథ పథకం ద్వార ప్రతి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యమని 8వ వార్డు కౌన్సిలర్ ఎనుమల రమేష్ అన్నారు.



సోమవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బీసీ కాలనీలో ఇంటింటికి మిషన్ భగీరథ పైపులైన్ పనులను ప్రారంభించారు. ఇంటింటికీ శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలనే తన ధ్యేయమని తెలిపారు. నీటి సరఫరాలో పైపులైన్ల లీకేజీలు లేకుండా ఎప్పకప్పుడు అధికారులు పరిశీలిస్తూ మరమ్మతులు చేపట్టాలని, నీటిని ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ఆయన వెంట మద్దూరి రమేష్, వెంకటేష్, తిరుపతి, సైదులు, విజయ్, నర్సింహా, గణేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సంస్థల పడగా....

# గ్రామాల్లో రెచ్చిపోతున్న ఫైనాన్స్ సంస్థలు

**● పేద ప్రజల అవసరాలు ఆసరాగా అధిక వడ్డీల రుణాలు ఇచ్చి వారి నడ్డి విరుస్తున్నాయి.**

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి

గ్రామాల్లో ప్రైవేట్ ఫైనాన్స్ (సూక్ష్మ వడ్డీ వ్యాపారం ) పడక విప్పుతున్నది. పేద కుటుంబాలను చిన్నా భిన్నం చేసిన సంస్థలు తమ కార్యకలాపాలు తాజాగా మొదలుపెట్టాయి. పేద ప్రజల అవసరాలే ఆసరాగా తీసుకొని అధిక వడ్డీకి రుణాలు ఇచ్చి వారి నడ్డి విరుస్తున్నాయి ప్రైవేట్ సంస్థలు. మధిరలో ప్రవేట్ ఫైనాన్స్ సంస్థలు పేద,సామాన్య, ఆర్థిక అవసరాలను టార్గెట్గా చేసుకుంటున్నాయి. గృహ నిర్మాణాలు,పేద పిల్లల చదువులు, పంటల పెట్టుబడి ఉపాధి రంగాల పేరుతో అధిక వడ్డీలకి రుణాలు ఇస్తూ. ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కొన్ని ప్రవేట్ సంస్థలు వ్యక్తిగతంగా, కొన్ని గ్రూపుల పేరుతో ఎక్కువగా కొంతమంది మహిళలను లక్ష్యంగా చేసుకుని నెల వారం కిస్తీలుగా రూ 1 లక్ష వరకు లోన్లు ఇస్తున్నారు ఇస్తున్నారు. రెండు మూడు వారాలు లేదా రెండు మూడు నెలలు కిస్తీలు కట్టకుండా ఉంటే ఇళ్ళ ముందుకు వచ్చి మీరు కడతారా కట్టరా అంటూ బెదిరిస్తూ మీరు చస్తే చావండి...... మాకెందుకు మాకు డబ్బులు కట్టండి




అని అంటూ రెచ్చిపోతున్న ప్రవేట్ సంస్థల ఫైనాన్స్. 10నుండి 20 శాతం వడ్డీ.

**ప్రభుత్వ రంగ బ్యాంకులు చిన్న తరహా రుణాలు ఇవ్వకపోవడం,**

ప్రజల తక్షణ అవసరాల కోసం ఆస్తులు గ్యారెంటీలు సూరిటీలు పేట్టడంతో ప్రజల అత్యవసరుల కోసం ప్రవేట్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ సంస్థలు ఒక లక్ష నుండి పది లక్షల వరకు రుణాలు ఇస్తూ. పది నుంచి 20 శాతం వడ్డీలు వసూలు చేస్తున్నారు. రుణాలను బట్టి కిస్తీలు వారం 15 రోజులు, నెల రోజులు వ్యవధి ఇస్తూ వడ్డీతో సహా వసూలు చేస్తున్నారు. ఒకవేళ వీల కట్టని పక్షంలో వీళ్ళు ఇంటి మీదకు రావడం. బెదిరింపులకు పాల్పడటం, డబ్బులు కట్టే వరకు వదిలే ప్రసక్తే లేదంటూ అక్కడినుంచి కదలకుండా కూర్చోవడం. పలువురు వీటిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**మధిర లో ఉన్న ప్రవేట్ సంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలనిప్రజలు కోరుతున్నారు.**

ఉమ్మడి రాష్ట్రంలో2011 వరకు ప్రైవేట్ సంస్థలు పేద ప్రజలకు అధిక వడ్డీ రుణాలు ఇచ్చి. వారి కుటుంబాలను చిన్నభిన్నం చేశాయి. ప్రజా సంఘాలు, రాజకీయాల పార్టీల పోరాటంతో అప్పటి రోశయ్య ప్రభుత్వం.ప్రవైట్ ఫైనాన్స్ రెగ్యులేటర్ ఆక్ట్ చేసుకోవచ్చు. యాక్ట్ తీసుకువచ్చి నియంత్రించింది. మూడేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు వరంగల్ ఖమ్మం జిల్లాల్లో పేదలకు అధిక వడ్డీ రుణాలు ఇస్తూ. ఆర్థిక భారం మోస్తున్నాయి. కిస్తీలు కట్టలేక వేధింపులు తట్టుకోలేక పలుచోట్ల పలువురు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రవేట్ సంస్థలను నియంత్రించేందుకు రెగ్యులేటర్ యాక్టు తీసుకు వచ్చి పటిష్టంగా అమలు చేయాలి. పేద ప్రజలు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలి. పేద ప్రజల బాధను అర్థం చేసుకోవాలని ప్రజలు వాపోతున్నారు. ఇటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో నల్గొండ బాలికల విజయం

**●రాష్ట్ర వేదికపై మెరిసిన వింజమూరు విద్యార్థినులు**

చింతపల్లి ఫిబ్రవరి 23 భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ 2వ ఎడిషన్ రాష్ట్రస్థాయి బాలికల వాలీబాల్ టోర్నమెంట్‌లో నల్గొండ జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించి జిల్లాకు గౌరవం తెచ్చింది. మూడు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల జట్లు తలపడగా, నల్గొండ జట్టు సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదలతో ప్రత్యేక గుర్తింపు పొందింది.రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జడ్పిహెచ్ఎస్ వింజమూరు విద్యార్థినులు యాచారం పూజ ,



అలంపల్లి తేజశ్విని అద్భుత ప్రదర్శన కనబరిచారు. కీలక దశల్లో చురుకైన ఆటతీరుతో జట్టును ముందుకు నడిపించి విజయంలో ప్రధాన పాత్ర పోషించారు. బలమైన ప్రత్యర్థులపై ధైర్యంగా పోరాడి రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకున్నారు.ఈ విజయంపై జిల్లా యువజన మరియు క్రీడా అధికారి (ఢ్యూ), పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రతిభావంతమైన క్రీడాకారిణులుగా తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ రెహానా కృషిని ప్రత్యేకంగా కొనియాడారు. ఆమె శిక్షణ, క్రమశిక్షణ, నిరంతర సాధన వల్లే ఈ విజయం సాధ్యమైందని అభిప్రాయపడ్డారు.ఇటీవలి కాలంలో నల్గొండ జిల్లా క్రీడారంగంలో మంచి ఫలితాలు సాధిస్తూ ముందంజలో నిలుస్తోంది. పాఠశాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదుగుతున్న బాలికల ప్రతిభకు ఇది నిదర్శనంగా నిలిచింది. భవిష్యత్తులో జాతీయస్థాయిలో కూడా రాణించాలని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# లేటు వయసులో వివాదం పరిష్కరించిన మధ్యవర్తిత్వం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23

మహబూబాబాద్ జిల్లా లో వివాహం జరిగిన 38 సంవత్సరాల తరువాత భార్య భర్తల మధ్య తలెత్తిన వివాదాలు చిలికిచిలికి గాలివానగా మారి కోర్టుకు చేరగా ఆ వివాదం మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా పరిష్కారమైన సంఘటన సోమవారం మహబూబాబాద్ మధ్యవర్తిత్వ కేంద్రంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. తొర్రూరు మండలానికి చెందిన శ్రీనివాసులు వివాహము శశిరేఖతో 1986 లో జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు కలిగారు. అయితే 38 సంవత్సరాల



వివాహ బంధం వారి మధ్య తలెత్తిన మనస్పర్థల కారణంగా బీటలు వారిశీది. శ్రీనివాసులు మనస్పర్థలను పరిష్కరించుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విడాకుల కేసు 2024 లో దాఖలు చేశారు. అయితే కేసు విచారణ సందర్భంగా ఇరుపక్షాల వయస్సు ను గమనించిన న్యాయమూర్తి శాలిని షాకెల్లి ఈ వయసులో భార్యాభర్తల తగాదాలు కుటుంబానికి మంచిది కాదని భావించి వివాదాన్ని మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపించారు. మధ్యవర్తిత్వ కేంద్రంలోని శిక్షణ పొందిన న్యాయవాదులు వి. సుభాష్, వై. చెన్న మల్లారెడ్డి లు భార్యాభర్తల మధ్య తగాదాలను పరిష్కరించడంలో సఫలీకృతులయ్యారు. ఇరుపక్షాల న్యాయవాదు లు రఘురాంరెడ్డి, మధుసూదన్ లు కూడా భార్యాభర్తలను సంతోషంగా కాపురం చేసుకోమని సూచించడంతో వారిద్దరూ అంగీకరించారు. దీంతో వారి వివాహ బంధానికి మధ్యవర్తిత్వ కేంద్రం ఆసరాగా నిలిచినట్లయింది.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని కార్మిక శాఖ అధికారికి ఏఐటీయూసీ యూనియన్ వినతిపత్రంఅందజేత

**-కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేనీ గణేష్**

కోరుట్ల నియోజకవర్గ భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23

మెట్ పల్లి ఏఐసిబిడబ్ల్యు జాతీయ కమిటీ నిర్ణయం మేరకు ఫిబ్రవరి 23న నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించి వినతి పత్రం సోమవారం రోజున మెట్ పల్లి లోని కార్మిక శాఖ



అధికారి (లేబర్ ఆఫీసర్) ఆర్ క్రిష్ణసాగర్ గారికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరంజిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వివరిస్తూ ఎవరైతే కార్మికుడు మరణిస్తారో సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రసూతి సహాయం, వివాహ కానుకలకు ఒక లక్ష రూపాయలు పెంచాలనీ అలాగే డెత్ క్లైమ్ ఇన్సూరెన్స్ ను ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పారనీ దానిని వెంటనే రద్దు చేయాలనీ. సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల సభ్యులతో పాలకమండలిని వెంటనే నియమించాలనీ. తెలంగాణలో జీవో నెంబర్ 12 ను సవరించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎండి ఉస్మాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశమేని గణేష్, సమీర్, ఖాతా వినయ్, మాతంగి శ్రావణ్, చౌదరి శివకుమార్, జనగాం రమేష్, మారంపల్లి రాజశేఖర్, తులసి రాజు తదితరులు పాల్గొన్నారు

## 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్.

మహేశ్వరం, ఫిబ్రవరి 23, భారతీయ వెలుగు న్యూస్:

108 అంబులెన్స్ ను రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రోగులపట్ల మర్యాదగా ప్రవర్తించి తక్షణ సేవలను అందించాలని ఆయన సూచించారు. రోగికి ఎమర్జెన్సీ సౌకర్యాలపై ఆయన అరా తీశారు. జిల్లా కో-ఆర్డినేటర్ ను రాజబాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భూపతి, పైలట్ బాలకృష్ణ పాల్గొన్నారు.



# పసిబిడ్డ హత్యపై కెవిపిఎస్ నిరసన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23

మహబూబాబాద్ జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమములో ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా, కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపైన రెండు నెలల పాపను అత్యంత క్రూరంగా అమానుషంగా కాలితో తన్ని హత్య చేసిన గ్రామ పెత్తందారులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్నా రెడ్డి మరి కొందరిపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తక్షణమే రిమాండ్ కు పంపించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేస్తుంది. దేవుడి దగ్గర అందరూ సమానులే వంద రూపాయలు టికెట్ చెల్లించాలని వంద రూపాయలు ఎందుకని 100 రూపాయలు ఇస్తాము. కానీ రసీదు ఇవ్వాలని అడిగినందుకు మూడు గంటల పాటు తోపులాట అంతలో గణేష్ పై మూకుమ్మడిగా దాడి జరిపి,



చితకబాది అక్క మౌనిక, భార్య గణేష్ ని కొట్టొద్దని కాళ్ళ వేళ్ళ పడ్డ గాని వినలేదు. రెండు నెలల పసిపాపను కూడా చూడకుండా కాళ్లతో తన్నడం ద్వారా మృతి చెందడం జరిగింది. ఈ అమానుష కుల వివక్ష తీవ్రతరం కావడానికి కారణం మతోన్మాదం కుల దురహంకారం దోషులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో మచ్చ వెంకన్న, చేపూరి గణేష్, అల్వాల ఆనంద్, జల్లె జయరాజు హేమ నాయక్, పులిపాక నాగరాజు, కందుకూరి రవి, కొత్తపల్లి మధు, ఉప్పలయ్య, మల్లయ్య,హరీష్, భద్రమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ మున్సిపాలిటీ నూతన పాలక వర్గానికి ఎమ్మెల్యే సన్మానం



**●మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా మున్సిపల్ పాలక వర్గం పనిచేయాలి ఎమ్మెల్యే మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23

మహబూబాబాద్ మున్సిపాలిటీ లో గెలిచిన కౌన్సిలర్ లకు స్థానిక మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోనీ పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

ఈ సందర్భంగాఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న అంతేకాకుండా తెలంగాణ లో ఎక్కడ లేని విధంగా మన మానుకోట మున్సిపాలిటీ అభివృద్ధికి 70 కోట్ల



రూపాయలు నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత రెడ్డి మరియు ప్రభుత్వ సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అంతేకాకుండా ఎన్నికల వేళ పార్టీలు కానీ ఎన్నికల తర్వాత పార్టీల కు అతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధిలో బాగా స్వాములు కావాలని కోరారు.ఎన్నిరోజులు మున్సిపాలిటీలో ఎలా ఉందో అనే విషయం పక్కన పెడితే ఇప్పుడు మాత్రం మానుకోట మున్సిపాలిటీ తెలంగాణలో ఒక మంచి మున్సిపాలిటీగా పేరు రావాలని అదే విధంగా అభివృద్ధిలో కూడా ముందు ఉండాలని దీనికి ప్రతియొక్క కౌన్సిలర్ లు బాధ్యత యుతంగా పనిచేయాలని అంతేకాకుండా ప్రజా సమస్యలు తమ సమస్యలుగా భావించి ప్రజా అవసరాల దృష్ట పని చేయాలని ఎవరైనా వార్డులో పరిశుద్యం పై నిర్లక్ష్యం వహించకుండా కాలనీలలో తిరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్,వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య 36 వార్డుల కౌన్సిలర్లు ,మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డి ఈ ఉపేందర్,అధికారులు,పట్టణ నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,చౌడపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ప్రవీణ్ నాయక్ అలియాస్ విక్కీ నాయక్

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23

కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన దారుణ ఘటనపై చౌడపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు ప్రవీణ్ నాయక్ తీవ్రంగా స్పందించారు. అగ్రకుల అహంకారంతో బీసీ, దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనలో పాలుపంచుకున్న వారిపై హత్య కేసుతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కుల దురంకార హత్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం రాజీపడకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై భౌతిక దాడులు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బాధిత




కుటుంబమైన గణేష్, చంద్రకళలకు కనీసం రూ. 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించి ప్రభుత్వ పరంగా పూర్తి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.బాధితుల కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.

## పూర్వ ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ కు కొత్తూరు (సి) సర్పంచ్ ఘన సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం, కొత్తూరు (సి) గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పది సంవత్సరాలు పనిచేసిన హెడ్మాస్టర్ గూగులోతు కిషన్ నాయక్ తాను పనిచేసిన 10 సంవత్సరాల కాలంలో పేదలకు, అనాధలకు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారం అందించడమే కాకుండా జిల్లాలో ఏ స్కూలు లేనివిధంగా గొప్ప స్థాయిలో తీర్చిదిద్ది. వందల సామాజిక చైతన్య కార్యక్రమాలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీడిత, శ్రామిక వర్గాల కోసం ఎనలేని సేవలు చేస్తూ తన సొంత డబ్బులతో వందల మందికి సహాయం. అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించుట తన సేవలు అమూల్యమైనవి.వారు చేస్తున్న సేవలు గుర్తింపుగా గ్రామ సర్పంచ్ బాదావతు చిన్ని కిషన్ నాయక్ స్వగృహంకు వచ్చి సోమవారం ఘన సన్మానం చేశారు.కొత్తూరు గ్రామంలో పలువురు పెళ్లిళ్లకు, దినాలకు, చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ ఎంతోమందికి గురుకుల పాఠశాలలో, ఏకలవ్య పాఠశాలలో చేరేందుకు తన వంతు కృషి ఎంతో ఉందని వివిధ శ్రామిక విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కొత్తూరు గ్రామానికి ఎంతో అమూల్యమైనదని



కొనియాడారు. ఎప్పుడూ పేద పీడిత శ్రామికుల కోసం కొత్తూరు గ్రామ ప్రజలకు ఎప్పుడు అండ ఉండాలని గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.నాడు పని చేసిన హెచ్ఎం కిషన్ నాయక్ సేవలు కొత్తూరు గ్రామానికి ఎంతో ఆదర్శమైందని సర్పంచ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు మలిశెట్టి వేణు, వార్డు సభ్యులు చిట్టూరి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/28/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

# జమ్మికుంట పట్టణాభివృద్ధే లక్ష్యం గా పనిచేస్తా..

●12వ వార్డులో గల అంగన్ వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 ఫిబ్రవరి**





జమ్మికుంట పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత, పోషకాహార పట్టిక అమలు విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన చైర్మన్ వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న పసిపిల్లలకు సమయానికి, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం సరైన మోతాదులో, పరిశుభ్ర వాతావరణంలో వండి అందించాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్ మరియు ఆయమ్మలతో సమావేశమై చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు, ఆరోగ్య రికార్డులు సక్రమంగా నమోదు చేస్తున్నారా..అనే విషయాన్ని తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందించే పోషకాహారం కూడా నాణ్యతతో ఉండాలని, కేంద్రానికి వచ్చే ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ భవనం పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, శౌచాలయాల నిర్వహణ, వంటగది పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఉంటే వెంటనే నివేదించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండాలంటే బాల్యంలోనే సరైన పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ చుంచు రమ, చింతల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు కూడా అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పిల్లల సంక్షేమం కోసం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.పిల్లల ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సు పట్ల మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల అభివృద్ధికి పునాది వంటివని చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకువస్తామని స్పష్టం చేశారు.స్థానిక ప్రజలు చైర్మన్ ఈ పర్యటనను అభినందిస్తూ చిన్నారుల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇటుక బట్టీల్లో...చిన్నారులతో వెట్టి చాకిరి...!

●ఏజెన్సీ ప్రాంతంలో ఇటుక బట్టీలకు అనుమతులు ఎలా ఇచ్చారు....

●సంబంధిత అధికారుల మౌనం వెనుక అంతర్యం ఏమిటి...?

●జిల్లా కలెక్టర్ దృష్టి సారించి , అనాధికారిక అక్రమ ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని, ఆదివాసి గిరిజన సంఘాల డిమాండ్...

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





అశ్వాపురం మండలంలోని సీతారాంపురం, గొల్లగూడెం, గొందిగూడెం, తుమ్మలచెరువు, రామవరం, కోరెం వారి గుంపులో గల ఇటుక బట్టీలు ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా నడుపుతూ అక్రమ సంపాదన ధ్యేయంగా కోట్లు గడిస్తూ, కొందరు గుత్తేదారులు అభం శుభం తెలియని పది సంవత్సరాలలోపు పిల్లలతో ఇటుక బట్టీల్లో వెట్టిచాకిరి చేయిస్తూ చిన్నారి బాల్యాన్ని చిదిమేస్తున్నారు.చత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి సంతలో గొర్రెల్ని మేకల్ని కొన్నట్లుగా, బేరం కుదుర్చుకొని

లేబర్ చట్టాలకు విరుద్ధంగా పనికి తగ్గ కూలి కల్పించకుండా.చైల్డ్ ప్రొటెక్షన్ యాక్టును తుంగలో తొక్కుతూ, పసిపిల్లలతో వెట్టి చాకిరి చేపిస్తున్నారు. 5 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య ప్రభుత్వం కల్పించాల్సి ఉన్న అటువంటివి ఏమి ఇక్కడ కనిపించకపోగా, చిన్నారుల బాల్యం ఇటుక బట్టీలో మగ్గిపోతున్న చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత లేబర్ అధికారులు ఇటుకబట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటుక బట్టీల్లో పనిచేసే వలస ఆదివాసులకు, ఉండేందుకు నివాసం, శుభ్రమైన తాగునీరు ,విద్యుత్ సౌకర్యం ,మరుగుదొడ్లు , వంటి సౌకర్యాలు కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. వారికి ఏదైనా జబ్బు చేస్తే అయ్యో రామ అంటూ మూలుగుతూ, వెట్టి చాకిరి చేస్తూ , ఉండాలి తప్ప సకాలంలో వైద్య సేవలు అందించే పరిస్థితి కానరావడం లేదు. ఇంత జరుగుతున్న మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అనాధికార అక్రమ ఇటుక బట్టీలపై సంబంధిత రెవిన్యూ సిబ్బంది, చర్యలకు పూనుకోకుండా మౌనం దాల్చడం వెనక ఆంతర్యం ఏమిటని ఆదివాసి, సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

మండలంలో అనాధికార ఇటుక బట్టీలు నడిపే కొందరు అక్రమార్కుల ధన దాహానికి జేబులు నింపుకునేందుకు వలస ఆదివాసి గిరిజనుల జీవితాలను బట్టిలో మగ్గిపోయే విధంగా చేస్తూ, వారి జీవితాలను దుర్భరం చేస్తున్న ,చిన్నపిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న ఏటువంటి అనుమతులు లేని అశ్వాపురం మండలంలోని ఏజెన్సీలో గల అనాధికార ఇటుక బట్టీలపై జిల్లా కలెక్టర్, దృష్టి సారించి,ఇటుక బట్టలపై చర్యలు తీసుకుని, అక్రమ అనాదికార ఇటుక బట్టిల్లో పనిచేస్తున్న చిన్నపిల్లలను రక్షించి, వారికి విద్యను అందించాలని స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆదివాసి గిరిజన ప్రజా సంఘాలు నేతలు, ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23, 2026:**





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం గోదావరి రోడ్డు ప్రాంతానికి చెందిన మామిడి రాజశేఖర్ నిరుపేద దివ్యాంగుడిని అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామానికి చెందిన సంకు విజయ పద్మ, విష్ణు స్వరూప్ లు తమ గోదాములో ధాన్యం నిల్వ చేసినందుకు గాను కిరాయి సొమ్ము ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన రైతులు తమకు 2007 సంవత్సరంలో ఇచ్చిన భూమిలో తాము సాగు చేసుకుంటున్నామని, డిజిటల్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎన్ రెడ్డి చిన్న రాజయ్య తనకు గల భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఇట్టి పట్టాను రద్దుచేసి తిరిగి తనకు భూమిని అప్పగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం గంగారం నగర్ బస్తికి చెందిన చిప్ప హరీష్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వ్యాపారం కొనసాగిస్తున్న విషయంపై వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలోని బి సి కాలనీలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ చట్టవిరుద్ధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమంగా చేపట్టిన పనులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మల్కాజ్‌గిరిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వినతి

●ప్రజావాణిలో అధికారులకు అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి, 23 ఫిబ్రవరి, భారతీయ వెలుగు న్యూస్**



సోమవారం ఓల్డ్ మల్కాజ్‌గిరిలోని హనుమాన్ దేవాలయం పక్కన ఉన్న 1488 గజాల గ్రామకంఠం భూమిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓల్డ్ మల్కాజ్‌గిరి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.మల్కాజ్‌గిరిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఉప కమిషనర్లకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు.

గ్రామకంఠం భూమి ఖాళీగా ఉండటంతో అక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడితే స్థానిక ప్రజలకు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు.అధికారులు సమస్యను పరిశీలించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు మనోజ్ యాదవ్, మోహన్ రావు, అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు పూర్ణచందర్ గౌడ్, కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరహరి గౌడ్, కోశాధికారి ఎం. నరహరి, సభ్యులు అజయ్ గౌడ్, రాజశేఖర్, జి. వినయ్, సంతోష్, ఎం. రాంబాబు, జి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ లకు ప్రారంభమైన శిక్షణా తరగతులు





### గ్రామ పంచాయతీ లకు మంజూరు కాబడిన ఫండ్స్ వినియోగం పై శిక్షణ

**భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 ఫిబ్రవరి**

జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయము సమావేశం మందిరం నందు సోమవారం రోజు నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు వారి యొక్క అధికారాలు, విధులు, బాధ్యతలు విషయమై ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగినది.

ఇట్టి శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి అందుబాటులో ఉన్న నిధులు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల కాబడిన నిధులు ఎలా ఖర్చు చేయాలి, ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం ఏ విధమైన పనులు చేపట్టాలి, గ్రామంలో అభివృద్ధి పనులు జరగాలంటే వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు ఏ విధంగా ఉంటాయి అనే అంశంపై పూర్తి వివరాలు ఈ రోజు నుంచి అనగా 23 నుండి ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం జరుపబడుతుంది.

ఇట్టి కార్యక్రమంలో టి.ఓ.టి. గుర్రం రాములు మరియు బి. వెంకటేశ్వర్లు మండల పంచాయతీ అధికారి జమ్మికుంట తో పాటు 20 గ్రామాల వార్డు సభ్యులు హాజరు అయినారు.

# మంచిర్యాల జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి,

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23, 2026:**




నిరుపేద లబ్ధిదారులకు, సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం క్రమ మార్గంలో పంపిణీ చేయాలని మంచిర్యాల, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తో కలిసి విజిలెన్స్ కమిటీ సభ్యులు, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. 2026 జనవరి నెలలో 2 లక్షల 54 వేల 21 రేషన్ కార్డులలో 7 లక్షల 52,492 యూనిట్లకు గాను 96.30 శాతంతో 4 వేల 313 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 100 శాతం రాయితీతో రేషన్ బియ్యం అందించడం జరుగుతుందని, రేషన్ డీలర్లు అర్హత గల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీలు చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తారని, రేషన్ డీలర్లు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 1955, 6 ఎ సెక్షన్ క్రింద 13 కేసులు నమోదు చేయడం జరిగిందని, జిల్లాలో వివిధ కేటగిరీల క్రింద మొత్తం 423 చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 969 అంగన్వాడీ కేంద్రాలకు 40 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లాలోని 988 పాఠశాలలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్య అభ్యసిస్తున్న 40 వేల 759 మంది విద్యార్థుల కొరకు 80 మెట్లు ధాన్యం పంపిణీ చేయడం జరుగుతుందని, 112 సంక్షేమ సంస్థలు, వసతి గృహాలకు 320 మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని, రేషన్ బియ్యం తప్పుదారి పట్టకుండా పర్యవేక్షించాలని, రేషన్ బియ్యం దుర్వినియోగపరచిన లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేయబడతాయని తెలిపారు. రేషన్ కార్డులలో చనిపోయిన వారి వివరాలు తొలగించాలని, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బేబీ మౌనిక మృతి ఘటనపై ఎల్కతుర్తిలో కొవ్వొత్తుల ర్యాలీ

### నాగర్ కర్నూలు జిల్లాలో కుల అహంకార దారుణ ఘటన

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 23**

**భారతీయ వెలుగు**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి దేవస్థానంలో దర్శనానికి వెళ్లిన చాకలి కుటుంబంపై అగ్రకుల రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అంటరానితనం కారణంగా జరిగిన ఈ దాడిలో కుటుంబ సభ్యులను సుమారు మూడు గంటల పాటు విచక్షణ రహితంగా కొట్టడంతో పాటు మహిళలనుదుర్భాషలాడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ దారుణ దాడిలో రెండు నెలల పసిపాప బేబీ మౌనిక మృతి చెందడం విషాదాన్ని మరింత తీవ్రం చేసింది. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్త మవుతున్నాయి.ఈ అమానుష ఘటనను ఖండిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బేబీ మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుల వివక్షకు అడ్డుకట్ట వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ గ్రామ శాఖ అధ్యక్షులు తంగెళ్ళపల్లి రాజకుమార్, వంచనగిరి రాజు, తంగేళ్లపల్లి చంద్రం, జంపాల ప్రవీణ్, మురారి శీను, గొడిశాల అర్జున్ గౌడ్, బొంకురి రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

**భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 ఫిబ్రవరి**




తేదీ: 23- 2- 2026 సోమవారం రోజున జమ్మికుంట టౌన్ సి.ఐ. తన సిబ్బందితో టౌన్ పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ప్రతివాదులు అయినా ఆశా వర్కర్లు వారి యొక్క జీతాలను పెంచాలనే "డిమాండ్" తో జమ్మికుంట లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉండి జనాలను హైదరాబాద్ కి వెళ్లడానికి సమకూరుస్తూ ఉండగా.. 1.తిప్పారపు జయలక్ష్మి భర్త: సారయ్య గ్రామం: జమ్మికుంట మరియు 2.శనిగరపు యాదమ్మ భర్త: సంపత్ గ్రామం: జమ్మికుంట అనువారిని శాంతిభద్రతలో భాగంగా ముందస్తు అరెస్టు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ.రామకృష్ణ తెలిపారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలపై బిజెపి ధర్నా

**ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా**
**తహసీల్దార్‌కు వినతిపత్రం**

**చింతపల్లి, ఫిబ్రవరి 23:**
**భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి**






చింతపల్లి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయంటూ బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల అండదండలతో అధికారంలో ఉన్నాం... మాకు అడ్డు ఎవరు అనే ధోరణితో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చింతపల్లి బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూ, గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు ప్రజా అవసరాల కోసం కేటాయించబడినవని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ ప్రభావంతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వారిపై అధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములపై తక్షణ సర్వే నిర్వహించి, ఆక్రమణలను గుర్తించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. ధర్నా అనంతరం బీజేపీ ప్రతినిధులు తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం రెవెన్యూ శాఖ బాధ్యత అని, నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, భూములను తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సముద్రంలో నగేష్ ,సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ , వెన్నం శేఖర్, శివర్ల రమేష్ ,బొడ్డు మహేష్ , వెంకటరమణ,గజ్జ అభినవ్,మాసని సైదులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వృక్షాల నరికివేతపై అటవీ శాఖ అధికారులు స్పందించాలి : సామాజిక సేవకులు కర్నే బాబురావు.

**మణుగూరు, భారతీయ వెలుగు న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 23.**



మణుగూరు ఏరియాలో నిద్రమాను వృక్షాల నరికివేత పై అటవీ శాఖ స్పందించాలని కోరుతూ సోమవారం నాడు జిల్లా ఫారెస్ట్ ఏవో కె ఎస్ ఎన్ మూర్తి కి ఫిర్యాదు చేసినట్లు మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సుమారు యాభై సంవత్సరాలు వయసున్న సింగరేణి ప్రారంభ దశలో నాటిన నిద్రమాను వృక్షాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా నరకించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని. కాండం మరియు కొమ్మలు మాయం చేశారనీ ఆయన ఆరోపించారు, వీటి మీద విచారణ చేసి హరిత చట్టం ప్రకారం వారి మీద తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ విషయంపై అటవీ శాఖ స్పందించకపోతే గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించనున్నట్లు తెలిపారు అంతేకాకుండా పీవీ కాలనీలో అనుమతి లేకుండా నరికించిన ఇతర వృక్షాలపై కూడా విచారణ జరిపించి పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట క్రీడా పోటీలు మార్చి 1 నుండి 7 వరకు ...

- **జరగబోయే క్రీడా పోటీలు యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదం...**
- **బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.....**

సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట క్రీడా పోటీలు మార్చి 1 నుండి 7 వరకు జరుగుతాయని, ప్రధానంగా పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్చి ఒకటి నుండి 3 వరకు , గెలుపొందిన జట్లకు 5,6,7 తేదీల్లో కరీంనగర్ హెడ్ క్వార్టర్ లో ఈ క్రీడా పోటీలు కొనసాగుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలోసంసద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహణ ఏర్పాట్ల కోసం బీజేపీ ముఖ్య నేతలు, ఇన్చార్జిలతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్ గా మార్చాలని విజన్ పెట్టుకున్నారని, ఆ దిశలోనే ప్రతి ఏటా ఖేల్ మహోత్సవ పేరిట క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ వల్ల ముఖ్యంగా ఎంతోమంది క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. జరగబోయే క్రీడా పోటీలను పురుషులు, మహిళలకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, హాకీ, అట్లాటిక్స్లో 100, 400 మీటర్ల పరుగు పందెం, హై, లాంగ్ జంప్, షాట్ పుట్, జావలన్, డిస్క్ త్రో లాంటి ముఖ్యమైన క్రీడా పోటీలను నిర్వహిస్తున్నందున , ఆయా క్రీడా పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులందరూ పాల్గొని ఖేల్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య సోదరుడికి సర్కారీ కొలువు:

- **మంత్రి జూపల్లి కృష్ణారావు**
- **అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి జూపల్లి**
- **జూనియర్ అసిస్టెంట్‌గా జి. శ్రవణ్ నియామకం**
- **నియామక పత్రం అందజేసిన నిజామాబాద్ కలెక్టర్**

విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో అమరురాలైన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని,
ఆమె సోదరుడు జి. శ్రవణ్‌కు ఎక్సైజ్ శాఖలోనే జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వం నియామక పత్రం అందజేసిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గతంలోనే సౌమ్య కుటుంబాన్ని పరామర్శించి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా అందజేశారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, ఆ కుటుంబానికి శాశ్వత భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అందులో భాగంగానే నేడు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ద్వారా శ్రవణ్‌కు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. సౌమ్య పదవీ విరమణ పొందే వయస్సు వరకు రావాల్సిన పూర్తి జీతభత్యాలను కూడా ఆ కుటుంబానికి చెల్లించాలని మానవీయ కోణంలో నిర్ణయం తీసుకున్నాం అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల వాహనాన్ని అడ్డుకునే క్రమంలో సౌమ్య చూపిన సాహసం వెలకట్టలేనిది. నిందితులు కారుతో ఢీకొట్టి ఆమె ప్రాణాలను బలిగొన్న తీరు అత్యంత పాశవికం. కర్తవ్య నిర్వహణలో ఆమె చేసిన త్యాగం ఎక్సైజ్ శాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులకు పూర్తి భద్రత కల్పిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు.

## క్రీడాభివృద్ధికి అందించిన సేవలు స్ఫూర్తిగా నిలుస్తాయి.

- **జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి.**




విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దటల్లో జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్ సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 28నపదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి, డి ఆర్ ఓ ఈ వెంకటాచారి లతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకు ఎన్నో క్రీడల్లో రాణించేలా ప్రత్యేక మెలకువలు నేర్పించి దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఆయన అందించిన సేవలు స్ఫూర్తిగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అలాగే హైదరాబాద్ జిల్లానే కాకుండా మారుమూల ఆదిలాబాద్ జిల్లాలో పనిచేసిన కాలం లో విద్యార్థుల క్రీడాభివృద్ధికి ఆయన విలువైన సేవలు అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ జిల్లాలో ఇప్పటికే రెండుసార్లు సీఎం కప్ హైదరాబాద్ జిల్లాకు వరించటం జరిగిందని, ఈసారి కూడా సీఎం కప్ హైదరాబాద్ జిల్లా నే సాధించేలా క్రీడాకారులకు వివిధ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ కల్పించారని సుధాకర్ ను అభినందించారు. క్రీడాభిమాని కావడంతో రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ, సేవలు అందించాలని అన్నారు.తమ 34 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో రాష్ట్ర జిల్లా స్థాయి అధికారుల మన్ననలు పొందటం అభినందనీయమని అలాగే నాలుగు వేల మందికి పైగా జాతీయ క్రీడాకారులుగా నిలపటం గొప్ప విషయమని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు, టీఎన్జీవోస్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఉద్యోగులు ఆయన జిల్లాకు అందించిన క్రీడా సేవలు గురించి ప్రసంగించారు. తదుపరి జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు ఉద్యోగులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23**



మహబూబాబాద్ పట్టణం లో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పరిశీలన నిమిత్తం వచ్చిన ఆయన ఇల్లందు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,
ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్, అన్ని వర్గాల పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు, ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన నిధులను వారికి కేటాయిస్తూ వారి కాలనీ యువత యువకుల విద్య అభివృద్ధి కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ప్రవేశపెట్టి ఉన్నత చదువుల కోసం విదేశాల కు పంపడం జరుగుతుందని, ఆర్థికపరంగా ఎదగడానికి చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు, ఎస్సీ,ఎస్టీ కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చట్టాలు తీసుకోవడం జరుగుతన్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించి, విద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు, అంతకుముందు జిల్లాకు చేరుకున్న చైర్మన్ కి మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్ నాయక్, తదితరులు స్వాగతం పలికారు.
పట్టణంలోని 17వ డివిజన్, ఇల్లందు రోడ్డు ఎస్సీ కాలనీ సందర్శించి వారికి ప్రభుత్వ పరంగా అందించిన గృహాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు అంతర్గత రోడ్లు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిమురారిపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్.

**మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 23**



- నేను ఇక్కడికి రావడం ఐదవ సారి.
- ఎన్నిసార్లు చెప్పినా అధికారుల్లో స్పందన లేదు .
- వీరికి కరెంటు లేదు.
- డ్రైనేజ్ వ్యవస్థ లేదు.
- మంచినీటి సరఫరా లేదు.
- లిఫ్టులు పనిచేయవు.
- చాలా సివిల్ వర్క్స్ పెండింగులో ఉన్నాయి.
- ఇక్కడికి రావడానికి రవాణా సౌకర్యం సరిగా లేదు.
- ఇల్లు ఇచ్చినా ఉండడానికి అనువుగా లేకపోవడంతో వేరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- వారం రోజుల్లోగా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలి.
- లేదంటే ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరిస్తున్నాం అని ఈటల రాజేందర్ తెలిపారు.
- సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు వారికి అండగా ఉంటామని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

## గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సమర్పించాలి,

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్,**



**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23, 2026: తెలంగాణ**

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుధ్యం, త్రాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా జరిపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల గోదావరి తీరంలో పుష్కర స్నానం కోసం సమీప జిల్లాల నుండి కాకుండా అనేక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్ ఎ సి పి లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నీటిపారుదల శాఖ డి ఈ ఈ వేణుగోపాల్ రావు, ఈ ఈ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షకు గురైన సాకలి కుటుంబం..కుటుంబం పై దాడి.?

- అగ్రకుల బలుపుకు ప్రాణం విడిచిన రెండు నెలల పసిపాప బలి.
- మల్లన్న దర్శనంకు వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని వారి కుటుంబం పై దాడి.
- నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో మాదేవుని గుడిలోకి వస్తావా?మా దేవుని దర్శించు కుంటావా.?
- 6గంటల చిత్రహింసలు పెట్టి రెండు నెలల పసి గుడ్డును కసాయి కొడుకులు కాలుతో.
- క్షణంలో ప్రాణం విడిచిన పసిబిడ్డ తనువు చాలించి.. ఇంకా కుల వివక్షత ఉందా?ఇంకా కులం ఉందా.?
- నంగనాచి కథలు చెప్పే రాజకీయ నాయకులారా?ఈ ఘటన చూసైనా సిగ్గు శరం తెచ్చుకోవాలి.?
- ఎస్సీలను గ్రామాల్లో వివక్షత గురి చేస్తే మాకెందుకులే అనుకున్నవారు..నేడు బిసి, సాకలి కుటుంబానికి వివక్షత వచ్చిందా.?
- హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక మహిళలతో కలిసి నిరసన.



- రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిమ్మటూరి సాయికృష్ణ. ..

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 23,**
హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో రజక సంఘం రాష్ట్ర నాయకులు నిమ్మటూరి సాయికృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానం తో దూసుకుపోతుంటే ఇండియా దేశంలో, తెలంగాణ లో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మాదేవుని గుడిలోకి వస్తావా? మా దేవుని దర్శించు కుంటావా? సాకలి దాన అంటూ దుర్భసలాడుతూ, కొట్టరానిచోట తన్నరానిచోట అనరాని మాటలు అంటూ 6 గంటల చిత్రహింసలు పెట్టి రెండు నెలల పసి గుడ్డును కసాయి కొడుకులు కాలుతో తన్నితే క్షణంలో అక్కడేప్రాణం విడిచిన పసిబిడ్డ తనువు చాలించింది. ఇంకా కుల వివక్షత ఉందా? ఇంకా కులం ఉందా? అంటూ నంగనాచి కథలు చెప్పే రాజకీయ నాయకులారా?ఈ ఘటన చూసైనా సిగ్గు శరం తెచ్చుకోవాలి.?ఎందుకంటే ఎస్సీలను గ్రామాల్లో వివక్షత గురి చేస్తే మాకెందుకులే అనుకున్న వారు. నేడు బిసి, సాకలి కుటుంబానికి వివక్షత వచ్చింది. దారుణంగా చిత్ర హింసలు పెట్టారు. కసాయి అగ్రకుల రెడ్డి దుర్మార్గులకు అక్కడున్నవారు ఎదురు చెప్పలేకపోయారు. న్యాయమా అన్యాయమా అని ప్రశ్నించలేకపోయారు. ముక్కుపచ్చలారని పసిగుడ్డు ఉసురు తీసుకున్నారు. పోలీస్ స్టేషన్లో కేసు పెడితే పోలీసోడు కేసు కట్టలేదు?దాడికి పాల్పడ్డ రెడ్డి అగ్రకుల దూరంకారులను ఇంకా అరెస్టు చేయలేదు.? అంటే రాజ్యం ఎవరి పక్షాన ఉంది.? ఎవరిది రాజ్యం.? ఎవరి కోసం పని చేస్తుంది. ఈ దారుణాలు ఎంత కాలం చేస్తారు. వివక్ష పై దాడులను ఎదిరించి నిలిచేందుకు ఎవరు ముందుకు రావాలి. అగ్రకుల మనువాదుల దాడులకు ఎంతో మంది అమాయకులు ఇంకా ఎంత మంది బలి కావాలి. రాజ్యం శిక్షించకపోతే తప్పు చేసిన వారిని అరెస్టు చేయకపోతే ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేకపోతే బలిసినోడికి చుట్టమైనట్టా.? నేటి నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ అవమాన మానవీయ ఘటన తెలంగాణ రాజ్యమంత విశ్వవ్యాప్తంగా చేసి దాడికి పాల్పడ్డదోషులను శిక్షించేదాకా, కేసు పెట్టిన ఎఫ్ఐర్ కట్ట కుండ అరెస్టు చేయకుండా కాలయాపన చేసిన ఏ పోలీస్ ఆఫీసర్ నైనా వదిలిపెట్టకుండా సస్పెండ్ చేసి జైల్లో వేసేదాకా వామపక్షాలు, దళిత బహుజన సంఘాలు, ప్రజా సంఘాలు మానవతా వాదులు, నాగర్ కర్నూలు జిల్లా దిక్కులు పిక్కటిల్లెల మరవడైన దాడి చేస్తే ఒంట్లో ఎన్నో ముక్కలు చలి పుట్టేలా ఉప్పనే కదలిరండి అంటూ పిలుపునిస్తున్నాయి. అగ్రకుల అహంకారాన్ని నడివీధిలో బట్టలిప్పి చెట్టుకు కట్టేసి పచ్చి కారం పోసి తన్ని తరిమితేనే ఇలాంటి ఘటనలు జరగవు అంటూ ఆవేదనకు గురవు తున్నారు. ఇకనైనా చైతన్య అవుదాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలంతా ఏకమవుదాం. పోరాడుదాం అసమానతలు, అంతరానితనం, వివక్ష, అస్పృశ్యత లేని సాంప్ర దాయాన్ని సంస్కృతిని విశ్వవ్యాప్తం చేద్దాం, దాడికి గురైన కుటుంబాన్ని ఆదుకుందాం అండగా ఉందాం అని అన్నారు. రజక సంఘం రాష్ట్ర నాయకులు నిమ్మటూరి సాయికృష్ణ సోమవారం రోజు హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డు కొని, వారి కుటుంబం పై అగ్రకుల నాయకులు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అలాగే ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొలిపాక సారయ్య, నల్ల బాలరాజ్, కొలిపక శ్రీనివాస్, కొండపాక పవన్, నల్ల సుమన్,కొండపాక లక్ష్మి, నిమ్మటూరి రమ, వసంత, భూలక్ష్మి, సరూప, కొలిపాక రంగయ్య, ప్రజా సంఘాల నాయకులు,వేల్పుల ప్రభాకర్, సాదుల రవీందర్, బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకమారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, నడిగొడ్డి రమేష్, మామునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, సుంకరి రాజమౌళి, కొలిపాక శ్రీనివాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి-ఎంఏఓ పద్మ:



**భారతీయ వెలుగు - భీమదేవరపల్లి:**
ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని మండల వ్యవసాయ అధికారిని ఎల్. పద్మ అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆఫ్ నాచురల్ పామింగ్ ప్రోగ్రాం సోమవారం జరిగింది. వ్యవసాయంలో వాడే సేంద్రీయ పదార్థాలను అధికారులు తయారుచేసి రైతులకు చూపించారు .ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎంఏఓ పద్మ మాట్లాడుతూ ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. రసాయన ఎరువులను తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని చేయడం వలన రైతులకు వ్యవసాయం లాభదాటిగా ఉంటుందన్నారు. అనంతరం రైతుల పంటలను పరిశీలించి 125 మంది రైతుల పంటల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ క్రిసోలైట్, సీఆర్పీ సుజాత, రేణుక, రూప రైతులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ కోటాలో అగ్రవర్ణ పేదలకు న్యాయం చేయాలి

- రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి
- ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలి
- ఓసి జేఏసీ జాతీయ నాయకులు, బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి




**భారతీయ వెలుగు న్యూఢిల్లీ:**
అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓసి జేఏసి జాతీయ నాయకులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓసి లోని పేదల సమస్యలతో పాటు రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద ఓసి జెఏసి ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన ఎడవెల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడ్డ 10శాతం ఈడబ్ల్యూఎస్ పై రాజకీయ పబ్బుశీ కోసం కొన్ని దుష్ట శక్తులు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ఓసి ల స్థితి గతుల అధ్యయనానికి జాతీయ స్థాయిలో చట్టబద్ధత తో కూడిన ఓసి ల కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్లూస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితిని 10 లక్షలకు పెంచాలని, ఈడబ్ల్యూఎస్ కోటాకు కేటాయించిన మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ ఆయన చేశారు. ఓసి లకు నేటికీ రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల జనరల్ స్థానాల్లో కనీసం 15 శాతం సీట్లు కూడా గెలుచుకోలేక తీవ్రంగా నష్టోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న 50 శాతం మించకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు కూడా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

రైతులకు గిట్టుబాటు ధర కనిపించాలి..
రైతులకు ప్రస్తుత గిట్టుబాటుధర ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదని, రైతు తాను పండించిన పంటకు రైతులే గిట్టు బాటు ధర నిర్ణయించే భాగస్వామ్యం కల్పించే ప్రత్యేక చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈరోజు ధర్నా నిర్వహించినట్లు పేర్కొన్నారు.
ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి..
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూలీల కొరత, పెరుగుతున్న వ్యయాలు, అనిశ్చిత వర్షపాతం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పనులను వ్యవసాయ అనుబంధ పనులకు విస్తరించడంతో రైతులకు ఉపశమనం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పొలాల సమతలీకరణ, చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రపరిచే పనులు, వర్షపు నీటి సంరక్షణ, మట్టి సంరక్షణ చర్యలు వంటి కార్యక్రమాలను పథకంలో చేర్చాలని సూచించారు. ఇలా చేస్తే గ్రామీణ కూలీలకు సంవత్సరమంతా ఉపాధి లభించడంతో పాటు వ్యవసాయోత్పత్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.
వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న నేపథ్యంలో రైతుల అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకంలో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణాభివృద్ధి, ఆహార భద్రత, రైతు ఆదాయం పెంపు లక్ష్యాలతో ఈ రెండు రంగాలను అనుసంధానం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్చలు జరిపి తగిన విధాన నిర్ణయాలు తీసుకోవాలని కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు.


## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో షోటా ఖాన్ విద్యార్థుల ప్రతిభ



**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 22**
మంథని: రాష్ట్ర స్థాయి సీఎం కప్ కరాటే పోటీలలో మంథని జే కే షోటా ఖాన్ కరాటే విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఈనెల 21 నుండి 23 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ పోటీలలో మంథని చెందిన విద్యార్థులు ఇన్స్ట్రక్టర్ కొండ్ర నాగరాజ్ ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బహుమతులు సాధించారు. ఇంద్రాణి సీనియర్ కుమితే విభాగంలో సిల్వర్ బహుమతి, దేవాన్ష్ జూనియర్ కుమితే విభాగంలో సిల్వర్ బహుమతి సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం రూ. 15, 000 నగదు ప్రోత్సాహం అందించారు. విద్యార్థులను జేకే షోటాఖాన్ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షులు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షుడు కొమురోజు శ్రీనివాస్, పెద్దపెల్లి జిల్లా కరాటే మాస్టర్లు అభినందించారు.

## బొగ్గు ఉత్పత్తి.. రాబోయే సవాళ్లపై సమీక్షా సమావేశం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 23:**
గోదావరిఖని ఇల్లందు క్లబ్ లో బొగ్గు పరిశ్రమలో మార్కెట్ నుండి వస్తున్న నూతన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని బొగ్గు నాణ్యత, కస్టమర్ అవసరాల దృష్ట్యా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి - రాబోయే సవాళ్లను ఏ విధంగా అదిగమించాలనే అంశంపై సింగరేణి మార్కెటింగ్ క్వాలిటీ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రామగుండం రీజియన్ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమం జి.యం క్వాలిటీ కోర్పొరేట్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆఫరేషన్ యల్.వి సూర్యనారాయణ, పి.వెంకన్న జాదవ్ ఐ.ఆర్.టి.ఎస్ ఇ.డి( కోల్ మూవ్ మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, అర్జీ. 1 జియం లలిత్ కుమార్, జి.యం మార్కెటింగ్, కో ఆర్డినేషన్ తాడబోయిన శ్రీనివాస్, జి.యం క్వాలిటీ కోర్పొరేట్ రవికుమార్, అర్జీ రీజియాన్ లోని జనరల్ మేనేజర్లు రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్లు, వివిధ గనుల ఏజెంట్స్, మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు ఏరియా కోల్ క్వాలిటీ అధికారులు, మైన్స్ క్వాలిటీ అధికారులు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డైరెక్టర్ ఆపరేషన్స్ మాట్లాడుతూ కస్టమర్స్ ని మనము ఏ విధంగా సంతృప్తి పరచాలి సంస్థ ఏ దిశగా అభివృద్ధి పథంలో వెళ్లాలి అనేదాని మీద సమీక్ష సమావేశం ద్వారా ఉన్న అధికారుల నుండి క్షేత్ర స్థాయిలో పని చేసే ఉద్యోగికి కూడా నాణ్యతపై ప్రత్యేకమైన అవగాహన అవసరమని తెలిపారు. ప్రస్తుతం రామగుండం రీజియన్ లో కస్టమర్స్ బొగ్గు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నారని, మార్కెట్ ను కాపాడుకొనేలా 100 శాతం గ్రేడ్ సాటిస్ఫాక్షన్ సాధించేలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.ఎం. క్వాలిటీ ఆర్జీ. రీజియన్ పి.వీరభద్ర రావు, ఆర్జీ 1,2, 3, ఎ.యల్.పి జియం, బి.వెంకటయ్య, మధుసూదన్ ఏజెంట్స్, మేనేజర్లు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా, అతి వైభవంగా పొనగంటి మధు జన్మదిన వేడుకలు...

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, పిబ్రవరి 23.....**
జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొనగంటి మధు జన్మదిన వేడుకలు ఈసారి అపూర్వమైన ఉత్సాహం, అద్భుతమైన సేవా కార్యక్రమాలు, విశేషమైన ప్రజా భాగస్వామ్యంతో అతి ఘనంగా నిర్వహించబడ్డాయి. సాధారణ జన్మదిన వేడుకలకంటే భిన్నంగా, సమాజానికి మేలు చేకూర్చే సేవా కార్యక్రమాలతో ఆయన జన్మదినం సార్థకమైంది.
ప్రభాత వేళ నుంచే కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో సమకూరి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జమ్మికుంటలోని ప్రసిద్ధ శ్రీ విఘ్నేశ్వర శివాలయం లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పండితుల ఆశీర్వచనాల మధ్య మధు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక హోమాలు నిర్వహించి ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి వందలాది మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. అన్నదానం కార్యక్రమం ఎంతో శ్రద్ధగా, శుభ్రతతో, క్రమబద్ధంగా నిర్వహించబడింది.
అనంతరం మధు తన సేవా భావాన్ని మరింత చాటుతూ స్పందన ఫౌండేషన్ అనాధ ఆశ్రమం ను సందర్శించారు. అక్కడి అనాధ పిల్లలకు బియ్యం సంచులు, బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు మరియు ఇతర అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.





చిన్నారులతో కొంతసేపు గడిపి వారి అవసరాలను అడిగి తెలుసుకుని భవిష్యత్తులోనూ సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలు కేక్ కట్ చేసి మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం కార్యక్రమానికి మరింత ఆనందాన్ని చేకూర్చింది.
ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ మధు నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సేవా మనస్కుడని కొనియాడారు. పేదలకు అండగా నిలబడే నాయకుడిగా, అవసరమైనప్పుడు ముందుండి సహాయం చేసే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాజకీయ పదవి కంటే ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తూ ప్రతి సంవత్సరం జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని పేర్కొన్నారు.
దుర్గా కాలనీ 7వ వార్డు ప్రజలు మాట్లాడుతూ, “మధు మా నాయకుడు మాత్రమే కాదు, మా కుటుంబ సభ్యుడు. ఎప్పుడైనా, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తారు. ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ ప్రజాసేవలో భాగస్వాములమవుతాము” అని హామీ ఇచ్చారు. కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి పటాకులు కాల్చి సంబరాలు జరిపారు.
ఈ కార్యక్రమంలో పొనగంటి రాకేష్, ఆకుల సాయి, ఎడ్ల బిక్షపతి, సాయిని శ్రావణ్ కుమార్, ప్రకాష్, రాజేష్, బబ్లు, అజయ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, వృద్ధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సేవా కార్యక్రమాలతో, సామాజిక బాధ్యతతో, ప్రజల ఆశీస్సులతో జరుపుకున్న ఈ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయి.
ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగే నాయకుడిగా పొనగంటి మధు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కార్యకర్తలు ఆకాంక్షించారు

## కృషి మసీద్‌లో ఇఫ్తార్ విందు

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట , ఫిబ్రవరి 23.**
జమ్మికుంట పట్టణంలోని 22వ వార్డులో ఉన్న కృషి మస్జీద్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, సామరస్య సందేశాలతో సాగేలా జరిగింది.
ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరయ్యారు. ఆయనతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ జావీద్ , 22వ వార్డు కౌన్సిలర్ మంద రాదా రాజేష్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. హిందూ--ముస్లిం సౌభ్రాతృత్వం మన సమాజానికి బలమైన పునాది అని, “హిందూ ముస్లిం భాయ్ భాయ్” అనే భావనతో అందరూ కలిసి జీవించాలని కోరారు. అల్లాహ్ దయతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో కౌన్సిలర్లు దిడ్డి రాము, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఎండి సాదక్, మసీదు మతగురువు గడ్డం దీక్షిత్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ ఇతర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఇఫ్తార్ విందు సందర్భంగా సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు ఒకే వేదికపై కలసి ప్రార్థనలు చేయడం, పరస్పర శుభాకాంక్షలు తెలుపుకోవడం ద్వారా జమ్మికుంట పట్టణంలో సామరస్య వాతావరణం మరింత బలపడిందని పలువురు అభిప్రాయపడ్డారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

# డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**- కరీంనగర్ కలెక్టరేట్ ముందు డెస్క్ జర్నలిస్టుల నిరసన**
**- డెస్క్ జర్నలిస్టుల నిరసనకు టిడబ్ల్యూజేఎఫ్ సంపూర్ణ మద్దతు..**



**భారతీయ వెలుగు ప్రతినిధి కరీంనగర్: ఫిబ్రవరి 23**
డెస్కుల్లో పనిచేస్తున్న డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో కన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద సంఖ్యలో డెస్క్ జర్నలిస్టులు, రిపోర్టర్లు, ఫోటోగ్రాఫర్లు, మీడియా ప్రతినిధులు హాజరై తమ న్యాయమైన డిమాండ్లను గట్టిగా వినిపించారు. "డెస్క్ జర్నలిస్టులకు న్యాయం చేయాలి", "అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి", "జర్నలిస్టుల హక్కులను గౌరవించాలి" అనే నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.
ఈ సందర్భంగా కుడుతాడి బాపూరావు మాట్లాడుతూ, పత్రికా రంగంలో డెస్క్ జర్నలిస్టుల పాత్ర అమోఘమని అన్నారు. వార్తలను సేకరించడం మాత్రమే కాదు, వాటిని సరిచూసి, విశ్లేషించి, సమగ్రంగా ప్రజలకు అందించడంలో డెస్క్ జర్నలిస్టుల కృషి అత్యంత కీలకమని వివరించారు. వార్తా సంస్థల నడిపించే శక్తి డెస్క్ విభాగమని, అయినప్పటికీ వారిని ప్రభుత్వ గుర్తింపులో పక్కనబెట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులు కూడా పత్రికా రంగంలో సమాన బాధ్యతలు నిర్వర్తిస్తుంటే, వారికి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, ఆరోగ్య బీమా, ప్రయాణ సౌకర్యాలు వంటి అంశాల్లో కూడా వారు వెనుకబడి పోతున్నారని పేర్కొన్నారు.
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పక్షాన డెస్క్ జర్నలిస్టులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, వారి హక్కుల సాధన కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఐక్యతే తమ బలం అని, న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.
ఈ నిరసన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటంలో, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ముఖ్యమని వారు పేర్కొన్నారు. డెస్క్ జర్నలిస్టుల కృషి గుర్తింపు పొందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
నిరసన అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించి, తమ డిమాండ్లను వివరించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డెస్క్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఐక్యత, హక్కుల సాధన, సమాన గుర్తింపు కోసం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం కరీంనగర్‌లో విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. డెస్క్ జర్నలిస్టుల కృషికి తగిన గౌరవం, గుర్తింపు లభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# మంథనిలో నేటి నుండి గరికపాటి ప్రవచనాలు

--- అయ్యప్ప ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వాహకులు



**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 22**
మంథని ; మహాసహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనాలు బుధవారం నుండి మూడు రోజులపాటు మంథనిలో ధర్మ ప్రచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించ నున్న గరికపాటి ప్రవచనాలకు ధర్మ ప్రచార సంస్థ నిర్వాహకులు అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటులో పూర్తి చేశారు. మంగళవారం అయ్యప్ప స్వామి దేవాలయం వారంలో గరికపాటి ప్రవచనాలు నిర్వహించే సభా ప్రాంగణం వద్ద మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో సభా ప్రాంగణంలోని సుందరంగా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ గరికపాటి నరసింహారావు చే నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రవచనాల కోసం వస్తున్న గరికపాటికి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి అయ్యప్ప దేవాలయం వరకు మహిళల కోలాటాల తో వేద పాఠశాల విద్యార్థులతో ఆయనకు స్వాగతం పలక టానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రవచనాలు ఆలకించటానికి పట్టణ ప్రాంతంలో నుండే గాక ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# రామగుండం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 23:**
రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సోమవారం రామగుండంలోని సింగరేణి స్టేడియంలో ఘనంగా నిర్వహించిన రామగుండం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు నిర్వాహకులు అతిథులను ఘనంగా స్వాగతించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం మనాలి ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి టాస్ వేసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. క్రీడా మైదానంలో యువకుల ఉత్సాహం, క్రీడాభిమానుల హర్షధ్వానాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రారంభోత్సవం అనంతరం అతిథులు స్వయంగా క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వారి ఆటను చూసి యువకులు మరింత ఉత్సాహంతో మ్యాచ్‌ను కొనసాగించారు. ఈ సందర్భంగా ప్లేయర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ యువత తప్పు త్రోవలో వెళ్లకుండా క్రీడలు, చదువు వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆటల ద్వారా శారీరక దృఢత్వం పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఇలాంటి టోర్నమెంట్‌లు యువతలో ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించి సమాజానికి మంచి దిశగా నడిపిస్తాయని పేర్కొన్నారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, రామగుండం నగరంలో క్రీడా అభివృద్ధికి కార్పొరేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని క్రీడా మైదానాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించారాని త్వరలోనే క్రీడా మైదానాలని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు . క్రీడల ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి యువకుడు రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు ముస్తఫా, గట్ల రమేష్, దాసరి విజయ్, దులికట్ట సతీష్, కన్నూరి శంకర్, రాజి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామగుండం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ అతిథులు నిర్వాహకులను అభినందించారు.

# విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు : ధనపురి సాగర్






**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 23**
హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 1వ డివిజన్ ఆరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అట్టలు , పెన్నులు డివిజన్ కార్పొరేటర్ బారి జితేందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను పండుగలాగా భావించాలని, భయపడకుండా, ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్నపత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు. రాబోవు వార్షిక పరీక్షలో ఏ విద్యార్థి అయితే 560 పై మార్కులు సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేటర్ జితేందర్ మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ను శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సంస్థ సభ్యులు శ్రీధర్ రెడ్డి, కె.మన్ సాయి, హిమ సాయి, వి. ఉదయ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్).





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట పిబ్రవరి 23..**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత, పోషకాహార పట్టిక అమలు విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన చైర్మన్ వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న పసిపిల్లలకు సమయానికి, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం సరైన మోతాదులో, పరిశుభ్ర వాతావరణంలో వండి అందించాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు.
అంగన్వాడీ టీచర్ మరియు ఆయమ్మలతో సమావేశమై చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు, ఆరోగ్య రికార్డులు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందించే పోషకాహారం కూడా నాణ్యతతో ఉండాలని, కేంద్రానికి వచ్చే ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అంగన్వాడీ భవనం పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, శౌచాలయాల నిర్వహణ, వంటగది పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఉంటే వెంటనే నివేదించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండాలంటే బాల్యంలోనే సరైన పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ చుంచు రమ చింతల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు కూడా అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పిల్లల సంక్షేమం కోసం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.
పిల్లల ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సు పట్ల మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల అభివృద్ధికి పునాది వంటివని చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకువస్తామని స్పష్టం చేశారు.
స్థానిక ప్రజలు చైర్మన్ ఈ పర్యటనను అభినందిస్తూ చిన్నారుల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు...

# నగర మేయర్, డిప్యూటీ మేయర్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 23:**
గోదావరిఖని సింగరేణి స్టేడియం జవహర్ నగర్ లో క్రికెట్ టోర్నమెంట్ ఆర్పీఎల్ లీగ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి రాజ్ ఠాగూర్, రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్యను ఆర్పీఎల్ నిర్వాహకుల సమక్షంలో సాధారంగా స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ యువత అధ్వర్యంలో పల్లికొండ రాజేష్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, తాజా కార్పొరేటర్లు రాజిరెడ్డి, ఎండి ముస్తఫా, గట్ల రమేష్, దూళికట్ట సతీష్, దాసరి విజయ్ ను సన్మానించారు. అనంతరం మనాలి రాజ్ ఠాగూర్ టాస్ వేసి టోర్నమెంటును ప్రారంభించగా.. మేయర్ మహంకాళి స్వామి బ్యాటింగ్ చేయగా డిప్యూటీ మేయర్ వికెట్ కీపింగ్, కార్పొరేటర్లు బౌలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లతో పాటు, ఆర్పీఎల్ నిర్వహకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కేది ఆర్డినరీ బస్సు కొట్టేది ఎక్సప్రెస్ టిక్కెట్టు...

**- బస్సుల కొరత పేరిట ప్రయాణికుల పై భారం మోపుతున్న ఆర్టీసీ యాజమాన్యం...**
**- మంథని డిపో మేనేజర్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.**
**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరటటక్రంకల సురేష్**






**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 23**
మంథని బస్సు డిపో నుండి పెద్దపల్లి, కరీంనగర్ వైపుగా వెళుతున్నటువంటి మంథని డిపో బస్సులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నియమ నిబంధనలను పాటించకుండా మంథని డిపో అధికారులు ఇష్టమైన రీతిలో బస్సులను సంబంధిత రూట్లకు పంపిస్తున్నారు ఈరోజు మంథని నుండి కరీంనగర్ వెళ్తున్న టూ22 ం 7244 పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల వద్ద నుండి ఎక్స్ ప్రెస్ చార్జీలు వసూలు చేసి ప్రయాణికులను కొంత ఆశ్చర్యానికి గురి చేశారు ఇదేంటని ప్రశ్నించిన కొందరు ప్రయాణికులకు బస్సు ఎక్కేముందే ఎక్స్ ప్రెస్ అని చెప్పాము కదా అని ఆ బస్సు కండక్టర్ సమాధానం చెప్పసాగారు మంథని డిపో నుండి గత కొద్ది రోజులుగా పల్లవెలుగు ఆర్డినరి బస్సులను వేసి ఎక్స్ ప్రెస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని గతంలో కొన్ని పత్రిక ప్రకటనలు వచ్చినప్పటికీని మంథని డిపో యాజమాన్యం తీరు మారడం లేదు పల్లెవెలుగు బస్సులు వేసి ఎక్స్ ప్రెస్ చార్జీలు వసూలు చేస్తు పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొడుతున్న మంథని బస్సు డిపో మేనేజర్ పై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండా మంథని నుండి ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తున్న ప్రయాణికులను ఆర్టీసీ చార్జీల పేరిట ఇబ్బందులకు గురి చేయవద్దని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశాడు..

# ఘనంగా జరిగిన ఇంద్రజాలికుల దినోత్సవం

**- ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శనలు**
**- వివేకానంద కు ఇంద్రజాల ప్రజ్ఞా పురస్కారం**



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 23:**
ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ఇంద్రజాలికులు, పద్మశ్రీ పిసి సర్కార్(సీనియర్) జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ తీగలగుట్ట పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలు' ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా పీసి సర్కార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కరీంనగర్ కు చెందిన యువ ఇంద్రజాలికుడు వివేకానంద కాస ప్రతిభను అభినందిస్తూ 'ఇంద్రజాల ప్రజ్ఞా పురస్కార్' తో సత్కరించారు. అనంతరం మెజీషియన్లు మల్లేశం, జితేందర్, మేజిక్ హరి, కేఎన్ చారి తమ అద్భుతమైన ప్రదర్శనలతో అలరించగా.. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, యతిరాజ్ కాస, మేజిక్ రాజా, జక్కని రాజు, శశి, అస్లాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131